

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్




శనివారం 26 అక్టోబర్ 2024 పేజీలు 12


# మూసీ బాధితులకు అండగా బీజేపీ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని బీజేపీ నేతలు భరోసా ఇచ్చారు. మూసీ బాధితులకు అండగా ఇందిరాపార్కు వద్ద బీజేపీ మహా ధర్నా నిర్వహించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదినెలలు పూర్తి కావొస్తుందని, ఒక్క ఇంటికైనా భూమి పూజ జరగలేద ని బీజేపీ కేంద్రమంత్రి , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ.కిషన్‌రెడ్డి ఆరోపించారు. పేదలకు ఇళ్ళు కట్టించకుండా, తమ రక్తాన్ని చెమటగా మార్చి నిర్మించుకున్న పేదల ఇళ్ళను కాంగ్రెస్‌ప్రభుత్వం కూలుస్తుందని ఆరోపించారు. పేదలు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చే సారు. మూసీ సుందరీకరణ పునరుజ్జీవం పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇండ్లను కూల్చుతూ చేస్తున్న విధ్వంసకాండను వ్యతిరేకిస్తూ బీజేపీ నేతలు ,కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

మిగతా 2లో

### విదేశీ డ్రగ్స్,గంజాను సరఫరా చేస్తున్న

# నలుగురు నిందితుల అరెస్ట్

- నగర పోలీసులు-హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు. పోలీసులు
- సుమారు రూ.20లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హుమాయున్‌నగర్,కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకరు అక్రమంగా విదేశీ డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న అంతర్జాతీయ డ్రగ్స్ సరఫరాదారుడుకాగా,మరోకరు అంతర్ రాష్ట్ర నిందితుడుతోపాటు మరో ఇద్దరు నగరానికి చెందిన నిందుతులను అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు 20లక్షలకుపైగా విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బంజారహిల్స్ రోడ్డు నెం. 12లోని టిజి–ఐసిసిసి మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశీ డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న నిందితుల వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ సిటీ పోలీసులు,హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు.లుకల్సి హుమాయున్‌నగర్ పోలీసులతోకల్సి సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో సుడాన్ దేశానికి చెందిన విదేశీ జాతీయ డ్రగ్స్ నిందితుడు మహ్మద్ అబ్దు రహమాన్ ఉస్మాన్ (24),వీసా మీద ఉన్నత చదువుల పేరిట హైదరాబాద్ నగరంలోని టోలిచౌకి ప్రాంతంలో నివసిస్తున్నాడని,అతను దుర వ్యసనాలకు బానిసై,అప్పుల పాలు కావడంతో,తక్కువ సమయంలో అధికంగా డబ్బులను సంపాదించేందుకు

మిగతా 2లో

# వందేళ్ల గండిపేట్ కాండూట్‌కు మరమ్మతులు

- కెమికల్ ట్రీట్ మెంట్ పద్ధతి ద్వారా రిపేర్ షట్ డౌన్ లేకుండానే కొనసాగనున్న మరమ్మతు పనులు
- పనులను పర్యవేక్షించిన ఎండీ అశోక్ రెడ్డి
- పదేళ్ల నుంచి కాండూట్‌కు లీకేజీ సమస్య
- ప్రజలకు సరఫరాలో ఇబ్బంది వస్తుందని పనుల వాయిదా



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నగరంలో చరిత్రా త్మక గండిపేట్ కాండూట్ ను పదేళ్లుగా వేధిస్తున్న లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. లీకేజీకి చెక్ పెట్టేందుకు జలమండలి సిద్ధమైంది. కాండూట్ కు ఏర్పడిన లీకేజీని అరికట్టేందుకు మరమ్మతు పనులు చేపడుతోంది. ఈ పనుల్ని ఎండీ అశోక్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ గండిపేట్ కాండూట్ కి గత 10 సంవత్సరాల నుంచి గండిపేట్, కోకాపేట్, మణికొండ, సీబీఐటీ కాళాశాల, వుప్పాల గూడ, జానకీ నగర్, కౌసర్ కాలనీ, ఎంఈఎస్ క్యాంపస్ తదితర ప్రాంతాల్లో తీవ్ర లీకేజీలు ఏర్ప డ్డాయి. అయితే, ఈ లీకేజీలను అరికట్టడానికి మరమ్మతులు చేపడితే.. నీటి సరఫరాలో నెల రోజుల పాటు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో ఈ పనుల్ని వాయిదా వేస్తూ వస్తున్నారు. నీటి సరఫరాకు ఆటంకం కాకుండా.. రిపేర్లు చేసే టెక్నాలజీలను

మిగతా 2లో

### సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పోలీసింగ్

# ప్రజా భద్రతపై విద్యార్థులకు అవగాహన



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్స్లో విద్యార్థులకు పోలీసింగ్ ప్రజల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమెన్ చైల్డ్ సేఫ్టీ విం గ్ డీసీపీ సృాఎజన కర్ణం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం డీసీపీ సృాఎజన కర్ణం మాట్లాడుతూ పాఠశాలలో బాగా రాణించేటప్పుడు, సమాజం గురించి ప్రతి ఒక్కరినీ సురక్షితంగా ఉంచడానికి పోలీసులు ఎలా పని చేస్తారో తెలిపారు. అలాగే సామాజిక సమస్యల గురించి కూడా వివరించారు. ప్రతి ఒక్కరినీ సురక్షితంగా ఉంచడానికి పోలీసులు ఎలా పని చేస్తారో తెలిపారు.

మిగతా 2లో



# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పోలీసింగ్ ప్రజా భద్రతపై విద్యార్థులకు అవగాహన

**మొదటి పేజీ తరువాయి :**
పోలీస్ స్టేషన్ అంటే ఏమిటో, అది ఎలా పనిచేస్తుందో, పోలీసులు శాంతిభద్రతలను ఎలా పరిరక్షిస్తారో తెలుసుకోవడం విద్యార్థులకు చాలా కీలకమని ఆమె తెలిపారు.పోలీసు శాఖపై బాగా అర్థం చేసుకునేలా రూపొందించినట్లు ఎస్పీ వివరించారు. పోలీస్ స్టేషన్ అంటే ఏమిటో, అది ఎలా పని చేస్తుందో, పోలీసులు శాంతిభద్రతలను ఎలా పరిరక్షిస్తారో తెలుసుకోవడం విద్యార్థులకు ముఖ్యమని అన్నారు.సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐదు మండలాల నుంచి వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఎన్సీసీ యూనిట్ల నుంచి 1200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.లైట్ మెషిన్ గన్లు, అధునాతన రైఫిల్స్ మరియు బాంబ్ డిటెక్షన్ డివైజ్లతో సహా వివిధ రకాల ఆయుధాలను ప్రదర్శించారు.పోలీసు సిబ్బంది ఈ ఆయుధాల సరైన నిర్వహణ మరియు వినియోగంపై ప్రదర్శనలు నిర్వహించారు, విద్యార్థులకు విలువైన ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని అందించారు. బాంబ్ డిస్పోజల్ టీమ్ తమ పరికరాలను ప్రదర్శించగా, స్నిఫర్ డాగ్లు సువాసన ద్వారా పేలుడు పదార్థాలను గుర్తించే సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో హెడ్క్వార్టర్స్ ఎ్రా షమీర్, ప్రసన్న కుమార్, నాగ సాయి, అరుణ్ కుమార్, (హోమ్ గార్డ్స) ఇంద్రవర్ధన్, ఇన్స్పెక్టర్ సునీత, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ఇన్స్పెక్టర్ జేమ్స్ బాబు, భరోసా ఇన్స్పెక్టర్, )హన్మి రెడ్డి, (స్పెషల్ పార్టీ) వీరా రెడ్డి, బాంబ్ డిస్పోజల్ టీమ్ ఆర్ఐ గణేష్, ఆర్ఐ కృాఎష్ణ, వీరలింగం,ఆర్ఐఏ కాయ్ పాల్గొన్నారు.

# వందేళ్ల గండిపేట్ కాండూట్‌కు మరమ్మతులు

**మొదటి పేజీ తరువాయి :**అన్వేషించి.. ఎట్టకేలకు చెన్నైకి సంబంధించిన కంపెనీ జర్మన్ టెక్నాలజీతో సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా లీకేజీలు అరికడతామని ముందుకొచ్చింది. 40 రోజుల కింద ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్ వద్ద కాండూట్ కి 10 మీటర్ల మేరకు గ్రౌటింగ్ ద్వారా మరమ్మతులు ప్రయోగాత్మకంగా చేపట్టి.. విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో మిగతా ప్రాంతాల్లోనూ పనులు పూర్తి చేయాలని ఎండీ అధికారులకు సూచించారు. వాటర్ షట్ డౌన్ తీసుకుంటే.. వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. కాబట్టి, వారిని దృష్టిలో పెట్టుకుని అధికారులు కెమికల్ ట్రీట్ మెంట్ పద్ధతిని ఉపయోగించి మరమ్మతులు చేపడుతున్నారు. లీకేజీ ఏర్పడిన ప్రాంతంలో మొదటగా ప్రత్యేక పరికరాలతో నీటిని ఖాళీ చేసి.. ఆ ప్రదేశంలోకి ప్రత్యేకమైన రసాయనాన్ని పంపిస్తారు. క్షణాల్లో ఆ రసాయనం ఘనపదార్థంగా మారి, ఖాళీ ప్రాంతాల్లో పూడుకుపోతుంది. దీంతో లీకేజీ ఆగిపోతుంది. ఈ పద్ధతి ద్వారా నీటి సరఫరా నిలిపివేయకుండానే.. మరమ్మతు పనులు నిర్వహించవచ్చు. గండిపేట్ నుంచి నగరానికి మొత్తం 26 ఎంజీడీల తాగునీరు సరఫరా చేసే సామర్థ్యం ఉంది. కాగా.. ప్రస్తుతం 20 ఎంజీడీలు సరఫరా చేస్తే, అందులో దాదావు 8 జీడీల నీరు ఈ లీకేజీల వల్ల వృాఎథా అవుతోంది. చివరికి 12 ఎంజీడీలు మాత్రమే వినియోగదారులకు సరఫరా అవుతున్నాయి. ఈ లీకేజీ సమస్య దాదావు 14.5 కిలో మీటర్ల మేర 45 ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఎండీ అశోక్ రెడ్డి సరఫరాపై ప్రభావం పడకుండా మరమ్మతు నిర్వహణ పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ రిపేర్ పూర్తయితే.. మరో 14 ఎంజీడీల నీరు వినియోగదారులకు సరఫరా చేయవచ్చు.గండిపేట్ నుంచి ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్ వరకు మొత్తం నీటి సరఫరా గ్రావిటీ ద్వారానే జరుగుతుంది. దీనికి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాదు. ఫిల్టర్ బెడ్ లో నీటి శుద్ధి అనంతరం.. వినియోగదారులకు నీటి సరఫరా జరుగుతోంది. 1920 లో అప్పటి నిజాం ఉస్మాన్ అలీ ఖాన్.. హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం నిర్మించిన ఈ రిజర్వాయర్ నుంచి జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నంబర్ – 4, 5, 6 పరిధిలో వినియోగదారులకు దీని ద్వారా తాగునీరు సరఫరా చేస్తారు. ఈ కార్యక్రమంలో సీజీఎం రవీందర్ రెడ్డి, ట్రాన్స్ మిషన్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :గ్రేటర్ హైదరాబాద్ మహా నగరంలో ప్రజల బాగోగులు పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ లు చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని గుర్తు చేశారు. హైదరాబాద్ మహా నగరాన్ని ప్రపంచంలోనే ప్రత్యేకమైన నగరంగా తీర్చిదిద్దారని తెలిపారు. గత పదినెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా వెచ్చించలేని స్థితికి జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ విభాగాలు చేరాయని అన్నారు. గత ప్రభుత్వంలో వేలకోట్ల నిధులతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. అంతే కాకుండా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళదామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మళ్ళీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందటం ఖాయమన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలనతో ప్రజలు ఇప్పటికే విసిగెత్తిపోయారని తెలిపారు. ఎప్పుడు ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, కెపిహెచ్బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేష్ , సాయిబాబు , నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ మజ్దూర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుక్రవారం మార్నింగ్ వాక్ లో భాగంగా ఆర్టీసీ మజ్దూర్ కాలనీ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. కాలనీవాసులు కాలనీలోని భూగర్భ డ్రైనేజ్ సమస్యను వివరించగా, కార్పొరేటర్ వెంటనే సంబంధిత జలమండలి సిబ్బంది బాలు నాయక్ ను పిలిచి లెవెల్స్ పరిశీలించి భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణానికి ఎస్టిమేషన్ రెడీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సూర్య నాయక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాలో పాల్గొన్న కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మూసీ బాధితులకు అండగా కేంద్ర మంత్రివర్యులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద బీజేపీ చేపట్టిన మహాధర్నాచేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోమ్ సహాయ మంత్రివర్యులు ఎంపీ బండి సంజయ్, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ ఎం ఎల్ ఏ రాకేష్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఇతర బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మూసీ బాధితులకు అండగా బీజేపీ

**మొదటి పేజీ తరువాయి :** బీజేపీ ఎమ్మెల్యేలు,ఎంపీలు ముఖ్యనాయకులు ఈ ధర్నా లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మూసీ బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బీజేపీ నేతలు– నగేశ్, మహేశ్వర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డిలు పాల్గొన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వమే రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించిందని, మూసీ కలుషితం కావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. 12 పరిశ్రమలకు సంబంధించిన మురికినీరు మూసీలో కలుస్తుందని అన్నారు.విదేశాల్లో పర్యటిస్తున్న మంత్రులు మూసి నదిపారుతున్న బస్తీల్లో పర్యటించి ప్రజల బాధలను తెలుసుకోవాలని కోరారు.మూసీ ప్రక్షాళన పేరుతో చేయబోయే అప్పులు తరువాత కట్టాల్సింది ప్రజలే నని, గతంలో కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ అప్పులు చేసిందని బండి సంజయ్ ఆరోపించారు. సోనియా గాంధి అల్లుడు కోసమే ఈ మూసీ ప్రక్షాళన ముందుకు తెచ్చారని ఆరోపించాడు బండిసంజయ్.ప్రజలకు అండగా బీజేపీ నిలుస్తుందని బండిసంజయ్ భరోసా ఇచ్చారు.బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మూసీ ప్రాంత ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కూల్చివే తలపై మండిపడ్డారు. హైడ్రా తోకముడిచిందని, మూసీ ప్రాంత ప్రజల ఇళ్ళకూ ల్చివేతలు ఆగిపోతాయని బీజేపీ ప్రజలకు అండగా ఉంటుంని భరోసా ఇచ్చారు.

## విదేశీ డ్రగ్స్,గంజాను సరఫరా చేస్తున్న

# నలుగురు నిందితుల అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి :**ఏకంగా నైజీరియన్,టాంజానియన్,సూడాన్,పాలస్తీన్ దేశాలనుంచి తక్కువ ధరకు అక్రమంగా డ్రగ్స్‌ను తీసుకువచ్చి,నగరంలో తెలిసిన వారికి అధిక ధరకు అమ్మేందుకు తగిన పథకాన్ని రచించాడని ఆయన చెప్పారు. తమ పోలీసులకు అందిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఈనెల 24 తేదిన హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు టీమ్ హుమాయున్‌నగర్ పోలీసులుకల్సి దాడులు నిర్వహించి,అతన్ని అరెస్టుచేసి,అతనివద్దనుంచి మొబైల్ ఫోన్,రూ.7.75లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మరో కేసులో అంతర్ రాష్ట్ర డ్రగ్స్ స్మగర్‌ను కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టుచేసి,ఆ ముగ్గురినుంచి సుమారు రూ.13లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. బెంగుళూర్‌కు చెందిన అంతర్ రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారుడు అయిన నందకుమార్ (25),ఇతనితోపాటు బంజారాహిల్స్‌కు చెందిన మహ్మద్ ఇమ్రాన్ (29),చందానగర్‌కు చెందిన కొడిదాల నవీన్ (24)లుకల్సి బెంగుళూర్‌నుంచి రోడ్డు మార్గంలో గంజాయిని నగరానికి తీసుకువచ్చి,అధిక ధరకు అమ్మేవారని,విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులుకల్సి వారి నివాసాలపై దాడులు నిర్వహించి,వారివద్దనుంచి సుమారు 13లక్షల విలువైన గంజాయి,హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని,వారిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర,హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు. తరపున కె. శ్రీనివాస్,జి.ఎస్. డేనియల్, కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ జి. శేఖర్ రెడ్డి,ఎస్.ఐ. లింగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదకరమైన కల్తీ అర్టిఫిషియల్ నూనెను తయారుచేస్తున్న నిందితుడి అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆగాపురాలోని సుబాన్‌పురాలో రహస్యంగా ప్రమాదకరమైన కల్తీ డాల్డ నూనెను తయారుచేస్తున్న ఓ నిందితుడిని హబీబ్‌నగర్ పోలీసులు అరెస్టుచేసి, అతనివద్ద నుంచి నాలుగు నూనె డబ్బాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ పి. రాంబాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .... ఆగాపురాలోని సుభాన్‌పురా ప్రాంతానికి చెందిన మహ్మద్ ఫజల్ మదాని అధికంగా డబ్బులను సంపాదించేందుకుగాను జంతువుల చర్మనుంచి నూనెను తీసి,వాటినే డాల్‌డా నూనెగా తయారుచేసి, మంచినూనె డబ్బాల్లోకి నింపి,మార్కెట్‌లో అమ్మేవాడని, విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఎస్.ఐ. డి. మొనయ్య తమ పోలీసు బృందంపై కార్ఖానాపై దాడిచేసి, నిందితుడిని అరెస్టుచేసి, అతనినుంచి 15కిలోల బరువుగల నూనె డబ్బాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ పి. రాంబాబు తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.



## చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేసిన కార్పొరేటర్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి అందించిన చెత్త సేకరణ రిక్షాలను అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డా. హేమలత ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లు తమ చేతుల మీదగా మున్సిపల్ కార్మికులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మాట్లాడుతూ ... పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే సమయంలో తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలన్నారు. దీనికోసం రిక్షాలో రెండు భాగాలు ఉన్నాయని తెలిపారు. తడి చెత్త నుండి బయోగ్యాస్, పొడి చెత్తను రీసైక్లింగ్ చేసేందుకు జిహెచ్ఎంసి కి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ తిరుపతి నాయక్, ఎస్ఎఫ్ఏ లు, కాంగ్రెస్ నాయకులు శివకుమార్, ప్రియరాజ్యస్వాల్, సంజీవరెడ్డి, అభిషేక్, కొండయ్య, శివ, హితేష్, ఆదర్శ్, మోసిన్, పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో తెరిచిన రుమ్ 24 కిచెన్, కేఫ్, బేక్ వరల్డ్



హైదరాబాద్: మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలోని సరికొత్త ప్రాంతంలో కాఫీ మరియు మంచి ఆహారం కోసం ఒక కేఫ్ తప్పనిసరి. ఆరం24 కేఫ్‌ను ఎలా రూపొందించారు. స్నేహితులు ఎకె సోలంకి, జ్యోత్స్న శ్రీ, వెంకటేష్ పద్మజ మధ్య జరిగిన సంభాషణతో కేఫ్ ఆలోచన మొదలైంది. ప్రతి ఒక్కర్రూ వారితో పాటు అకౌంటింగ్, ఇంటీరియర్ డిజైన్, పాక కళ గురించి తమ ఆలోచనలను తీసుకువచ్చారు. ఈ ఆలోచనలు, అనుభవాలన్నింటినీ ఒకే తాటిపైకి తీసుకొచ్చి తెల్లాపూర్ వాతావరణం వెచ్చగా ఉండేలా తమ వంటల్లోని పదార్థాల నాణ్యతలో బంగారు ప్రమాణాన్ని నెలకొల్పేందుకు ఓ కేఫ్‌ను రూపొందించాలనేది ఆలోచన. ఆరం24 కేఫ్ అనేది రెండు స్థాయిలలో విస్తరించి ఉన్న కుటుంబాల కోసం ఒక భోజనశాల. గ్రౌండ్ ఫ్లోర్‌లో రెస్టారెంట్ మరియు బేక్ షాప్ ఉన్నాయి మరియు మొదటి అంతస్తులో ప్రైవేట్ ఈవెంట్‌లు, అవుట్‌డోర్ సీటింగ్ కోసం బాంకెట్ హాల్ ఉంటుంది. ఇది డైనర్‌లను వారి ఆహారాలు మరియు కాఫీతో ఆశ్చర్యపరిచేలా వాగ్దానం చేసే ఒక కేఫ్, అనుభవాల కోసం దీన్ని ఒక కేఫ్‌గా మార్చాలని వ్యవస్థాపకులు ప్లాన్ చేస్తున్నారని ఏకే సోలంకి వివరించారు.

## వైద్య రంగాన్ని గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

- రాష్ట్రంలో మెడికల్ మాఫియా నడుస్తుంది
- పేదలను దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్
- మెడికల్ మాఫియాను అరికట్టాలి
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తు దోపిడీకి పాల్పడుతున్నారని, ఆపదలో వచ్చిన వారిని ఆదుకోవాల్సిన ఆసుపత్రులు ఆపదను ఆసరాగా చేసుకొని ఇష్టం వచ్చిన రీతిలో దోపిడీ చేస్తు కనీస మానవత్వాన్ని మరిచి పోతున్నారని ప్రజా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కూడా వైద్య రంగాన్ని పూర్తి గాలికి వదిలేసిందని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రులలో మెడికల్ మాఫియా విపరీతంగా నడుస్తుందని, ప్రైవేట్ ఆసుపత్రుల అధీనంలోనే మెడికల్ మాఫియా భారీ ఎత్తున జరుగుతుందన్నారు. సాధారణంగా వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల వచ్చే దగ్గులు, తుమ్ములకు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు టెస్టుల పేరుతో పేదల నుంచి ఏవల రూపాయలను అడ్డగోలుగా వసూలు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోజు రోజుకు ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆయన విమర్శించారు. గ్రామాలలో సాధారణ జ్వరం వచ్చిన టెస్టుల పేరుతో పేదల నుంచి 5 నుంచి 10 వేల వరకువసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయం కల్పించక పోవడం వల్లనే పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెల్తున్నారని, పేద ప్రజల మీద ప్రభుత్వానికి చిత్త శుద్ది ఉంటే వైద్య రంగాన్ని పూర్తిగా ప్రభుత్వ పరంగా మార్చాలని అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ మాఫియాను అరికట్టాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్యులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, వైద్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ డిమాండ్ చేశారు.

# ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గందే సురేష్‌గుప్తా

### నియామక పత్రం అందజేసిన అమరవాది లక్ష్మీనారాయణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గందే సురేష్‌గుప్తా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో సురేష్‌గుప్తా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆర్య వైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేస్తు వనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్‌గుప్తాతో పాటు పలువురు ఆర్య వైశ్య ప్రముఖులు, ప్రతినిధుల సమక్షంలో నియామక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యుల సంక్షేమం, ఆర్య వైశ్య మహాసభ పటిష్టతతో కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని పేదలు, అనాథలను ఆదుకోవడంలో ఆర్య వైశ్యులు ముందున్నారని, తమ వ్యాపారంతో పాటు ఇతరులకు సహాయం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఆర్య వైశ్యులు నిజమైన సామాజిక సేవకులు అన్నారు. పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజీ మాజీ అద్యక్షులు తాడేపల్లి వెంకటేషం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్‌గుప్తా, ఆర్య వైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్‌గుప్తా, రాష్ట్ర కార్యదర్శి అర్థం లక్ష్మయ్యగుప్తా, బిళ్లకంటి కిరణ్‌కుమార్‌గుప్తా, ప్రొద్దుటూరు రవీందర్, మలిపెద్ది శంకర్, బిల్లకంటి రంగయ్య, ఆలయ కమిటి చైర్మన్ వేముల జయరాములు, ఆర్య వైశ్య మహాసభ వనస్థలిపురం అధ్యక్షులు తడకమల్ల విజయ్‌కుమార్, మహిళా ప్రతినిధి కవిత, ఇతర ఆర్య వైశ్య ప్రముఖులు, ప్రతినిదులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో అర్ధరాత్రి వేళ పనుల పర్యవేక్షణ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ప్రజల ప్రశంసలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో మెయిన్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న డివైడరు ఆర్ సీసీ గ్రిల్స్ తో నిర్మిస్తున్న డివైడర్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అర్ధరాత్రి జరుగుతున్న ఆర్ సిసి రోడ్డు పనులను అకస్మాత్తుగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీతో పాటు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, జి. ప్రసాద్, మాధవ్ నిఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, కాంట్రాక్టర్ శ్రీనివాస్, పాల్గొన్నారు. ఎమ్మెల్యే సుమారు రెండు గంటలు రోడ్డుపైనే పనులను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి ప్రజా అవసరాల కొరకు పనిచేసే ఎమ్మెల్యే గాంధీకి పురేందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ప్రధాన రహదారిని విస్తరించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలి



### యువజన కాంగ్రెస్ నేత జిట్ట సునీల్ కుమార్ యాదవ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గం జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ కమిషనర్ రమేష్ ను శుక్రవారం మర్యాదగా పూర్వకంగా కలిసి యువజన కాంగ్రెస్ నేత జిట్ట సునీల్ కుమార్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ ప్రగతి నగర్ వసుంధర ఆసుపత్రికి వెళ్లే దారిలో తరచుగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని దీంతో ఆయా రహదారిలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆగ్రహిస్తున్నారు. ప్రధానంగా ప్రగతి నగర్ పరిధిలోని వసుంధర ఆసుపత్రి ప్రాంతంలో ఉన్న నాలా విస్తరించకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాలా తోపాటు రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిట్ట సునీల్ కుమార్ యాదవ్ కోరారు.

## పేదల పక్షాన నిలిచి పోరాడేది బీజేపీ మాత్రమే

### కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ పార్టీ మాత్రమే పేదల పక్షాన నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ ఎమ్మెల్యే లు, బాధితులతో కలిసి నగరంలోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన 24 గంటల ధర్నాలో కార్పొరేటర్, మౌలాలి డివిజన్ నాయకు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు బీజేపీ అండగా నిలుస్తుం దన్నారు.



ఇక్కడ గత మూడు దశాబ్దాలకు పైగాఇళ్ళు నిర్మించుకుని ఉం టూ పన్నులు చెల్లిస్తూ ఓటు హక్కును పొందారని తెలిపారు. వీరికి ప్రభుత్వం నీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సదుపాయాలు కూడా కల్పించిందని అప్పుడు లేని అభ్యం తరం ఇప్పుడు ఎందుకు వచ్చిందని ఆమె ప్రశ్నించారు. ఇక్కడ నివాసం ఉంటున్న బాధితులు అందరూ పేదలేనని, హఠాత్తుగా వచ్చి వాళ్ళ ఇళ్ళు కూల్చేస్తామని అనడం అన్యాయమన్నారు . నమ్మి కాంగ్రెస్ కు ఓట్లు వేసి గెలిపించిన పాపానికి మూసీ ప్రాంతాల ప్రజల ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు.

'చేయి' చేసిన కీడు ఇదని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం , పేదల ప్రభుత్వం అంటే ఇదేనా అని ఆమె ప్రశ్నించారు. బాధితులకు బీజేపీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ భరోసానిచ్చారు.

IN THE COURT OF THE HON'BLE I ST JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: RANGAREDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No. 774 OF 2024
BETWEEN:
DUBBAL NARAYANAMMA & OTHERS ... PLAINTIFFS
AND
THE TAHSILDAR, ABDULLAPURMET MANDAL, RANGA REDDY DISTRIT & OTHERS ... DEFENDANTS
To:
All Concerned ... Defendant No.2
Please take notice that the above case is filed by the Plaintiffs for Declaration to Declare the Plaintiffs as legal heirs and successors of Late Dubbal Pandu Goud @ D.Pandu , as he died intestate on 29-12-2023 leaving behind the Plaintiffs as their sole successors and legal heirs to his movable and immovable properties i.e., All that the residential house bearing H.No.1-109/3/1, Constructed in Plot No.19/6 (Eastern Part), Admeasuring 110 Sq.Yards or 91.97 Sq.Mtrs, in Sy.No's285/AA, 299/A and 300, situated at Ragannaguda H/o Turkayamjal Village, Abdullapurmet Revenue Mandal, (Earlier Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, which is bounded by : North : 30 ' Wide Road, South : Plot No.19/5, East : 28' Wide Road, West : Plot No. 19/6 (Western Plot), which is refereed as "Suit Schedule Property" and the same is posted to 30/10/2024 for appearance of who are concerned to above case and those are directed to appear by personal or through their advocates on 30/10/2024 at 10.30 A.M. before the Hon'ble I st Junior Civil Judge-cum-VI! Addl. Judicial Magistrate of First Class, Ranareddy District, At: Hayathnagar, otherwise the matter will be decided on merits.
(By the Order of the Court)
MEKALA.D.SREEKANTH, Advocate
0/0: Flat No.103,1st Floor, City Center, Complex, Above Bata Show Room, Margadarshi Colony, Kothapet, Hyderabad-102. (Ph. 9440597423)

# ప్రజల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ గృహకల్ప కాలనీ ప్రజల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలని, బస్సు సౌకర్యం లేక విద్యార్థులు వృద్ధులు వికలాంగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సు కోసం ప్రజలు దాదావు అర కిలోమీటర్ పైనే ప్రగతి నగర్ వరకు నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోందని నిజాంపేట్ గృహకల్ప కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ బాచుపల్లి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప కాలనీకి టి ఎస్ ఆర్ టి సి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డిలని కలిసి కాలనీలో ఎదుర్కొంటున్న బస్సు సమస్య గురించి చెప్పడం జరిగింది వెంటనే వారు స్పందించి సంబంధిత డిపో మేనేజర్ తో చరవాణి ద్వారా మాట్లాడడం జరిగింది. అనంతరం కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూకట్పల్లి డిపో మేనేజర్ నీ కలసి వినతి పత్రం అందజేశారు. రాజీవ్ గృహకల్ప కాలనీతో పాటు పరిసర కాలనీలల్లో దాదావుగా 25 వేల నుండి 30 కుటుంబాలు నివాసం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని డిపో మేనేజర్ ని కలిసి విన్నవించుకున్నారు. కూకట్పల్లి డిపో మేనేజర్ హరి సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్, 33 వ డివిజన్ అధ్యక్షులు సరళ లక్ష్మణ్, 31వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాసులు, 31 వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సరితా రెడ్డి, రాణి, సుమతి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్స్ ఎగ్జిబిషన్‌లో ప్రారంభమైన నరెడ్కో 14వ ప్రాపర్టీ షో





మాదాపూర్ మేజర్ న్యూస్ : 75 మందికి పైగా బిల్డర్లు, డెవలపర్లు, ఆర్థిక సంస్థలతో నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో ఈరోజు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో తెలంగాణ నీటిపారుదల,ఆహారం, పౌర సరఫరాల మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నారెడ్కో తెలంగాణ అధ్యక్షుడు కె శ్రీధర్ రెడ్డి, సెక్రటరీ జనరల్, నరెడ్కో తెలంగాణ; డాక్టర్ లయన్ వై.కిరణ్ , మాజీ . వైస్ ప్రెసిడెంట్, నారెడ్కో తెలంగాణ ఆర్.వెంకటేశ్వరరావు, కోశాధికారి; కాళీ ప్రసాద్ దామెర, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్; ఈ కార్యక్రమంలో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) అధ్యక్షుడు జి హరిబాబు మరియు నారెడ్కో తెలంగాణ సభ్యులు మరియు ఇతర అతిథులు పాల్గొన్నారు.ప్రతి వర్గం కస్టమర్ల బడ్జెట్/ స్థానా నికి సరిపోయే విభిన్నమైన ప్రాపర్టీలను కలిగిన నారెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్) ఈ నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో మూడు రోజుల పాటు కొనసాగనుంది. అక్టోబర్ 25, 26 ,27 తేదీలలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో హాల్ నెం. 4లో ఈ ప్రదర్శనను సందర్శకులు సందర్శించవచ్చు.ఐటీ, ఐటీఈఎస్, ఫార్మా, ఏవియేషన్, ఆటోమొబైల్స్ వంటి కీలక రంగాలకు ఊతమిచ్చే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సంస్కరణలు, విధానాలు హైదరాబాద్ను అంతర్జాతీయ బహుళజాతి కంపెనీ లకు ప్రధాన కేంద్రంగా మారుస్తున్నాయి. సాంకేతిక ఉపాధి అవకాశాలలో ఈ వేగవంతమైన వృద్ధి మును పటి త్రైమాసికాలను అధిగమించి, బలమైన హౌసింగ్ డిమాండ్కు ఊతం ఇస్తోంది. అంతేకాకుండా, రియల్ ఎస్టేట్ బూమ్ ఇకపై హైదరాబాద్కు మాత్రమే పరిమితం కాదు ఇది రాష్ట్రవ్యాప్తంగా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తోంది. ఇక్కడ చోటు చేసుకుంటున్న వేగవంతమైన పట్టణీకరణ ఈ జిల్లాల్లోని కొనుగోలు దారుల నుండి ప్లాట్లు మరియు ప్లాట్లపై ఆసక్తిని పెంచుతోంది.నరెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో కొన్ని ఉత్తమ రియల్ ఎస్టేట్ డెవలపర్ సంస్థలను ఒకే పైకప్పు క్రిందకు తీసుకువచ్చింది. కొనుగోలుదారులకు వారి ప్రాధాన్యతలు, బడ్జెట్కు అనుగుణంగా అనేక ప్రాపర్టీలను ఎంచు కునే అవకాశాన్ని కల్పిస్తోంది. డెవలపర్లు వివిధ తరగతుల కస్టమర్లకు సరిపోయే అనేక రకాలైన అపార్ట్ మెంట్లు, విల్లాలు, ప్లాట్లు, ఫామ్ ల్యాండ్స్ అందిస్తున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్ లిమిటెడ్, ఎస్బీఐ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ , సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సుప్రసిద్ధ ఆర్థిక సంస్థలు కొనుగోలుదారులకు అందుబాటులో ఉండే విధంగా తమ హోమ్ లోన్ ఉత్పత్తులను అంది స్తున్నాయి. ఈ సందర్భంగా నారెడ్కో తెలంగాణ ప్రెసిడెంట్ విజయ సాయి మేకా మాట్లాడుతూ, హైదరాబాద్ అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తోంది. దాని ఫలితాలను రియల్ ఎస్టేట్ రంగం పొందుతోంది. కొనసాగుతున్న మౌలిక వసతుల అభి వృద్ధి, మెరుగైన అనుసంధానతతో, నగరంలోని సబ్మార్కెట్లు అభివృద్ధి చెందుతున్నాయి. హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం లేదు. నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో నగ రం అంతటా ఉన్న డెవలపర్లతో ఒకే పైకప్పు క్రింద కలుసుకునే అవకాశాన్ని అందిస్తోంది అని నరెడ్కో తెలంగాణ సెక్రటరీ జనరల్ అన్నారు.

# రాజీవ్‌గాంధీ నగర్ శ్మశాన వాటిక ప్రహరీగోడ పనులకు శంకుస్థాపన

- 19వ డివిజన్ కార్పోరేటర్ మేక లలితయాదవ్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభం
- నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్, డిప్యూటి మేయర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నామని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లు అన్నారు. జవహర్‌నగర్‌లోని 19వ డివిజన్ కార్పోరేటర్ మేక లలితయాదవ్ ఆధ్వర్యంలో 15వ ఫైనాన్స్ నిధులు రూ. 10 లక్షల వ్యయంతో రాజీవ్‌గాంధీ నగర్‌లో ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్మశాన వాటికకు ప్రహరిగోడ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...గత పాలకుల నిక్ష్యం వల్ల జవహర్‌నగర్‌లోని శ్మశాన వాటికలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎన్నో ఏడ్లుగా అభివృద్ధికి నోచుకోని శ్మశాన వాటికలను తమ హయాంలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అంత్యక్రియల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. 15వ ఫైనాన్స్ నుంచి విడుదలైన రూ. 10లక్షలతో అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, వె ంటనే పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆలస్యం చేసినా, నాణ్యత ప్రమాణాలు పాటించకున్న సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో 20వ డివిజన్ కార్పోరేటర్ కుతాడి సాయికుమార్, 24వ డివిజన్ కార్పోరేటర్ గొడుగు వేణుముదిరాజ్, మాజీ వార్డు సభ్యురాలు రజిత వెంకటేష్, నాయకులు కుమార్, శ్రీకాంత్, పరమేష్, వెంకటస్వామి, శ్రీనువాస్, తిరుపతి, గౌడి వినోద్, కుమార స్వామి, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# కల్పన కళానికేతన్ సాంస్కృతిక సంబరం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః కల్పన కళానికేతన్ ఆధ్వర్యంలో పద్యనాటకోత్సవం రవీంద్రభారతిలో జరిగింది. తెలంగాణరాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. డా.మామిడి హరిక్రిష్ణ, డా.ఎంకే రాము, నాగమూరుతీశర్మ, చేరువేల భార్గవి శర్మ ,నాగభూషణం, పొన్నం శ్రీనివాస్‌రావు,ఎం.సుల్తానమ్మ, డా.పులిగడ్డ హనుమంతరాయశర్మలు అతిథులుగా పాల్గొన్నారు. గురుంచక వంన పౌరాణిక పద్యనాటకోత్సవాలు శీర్షికన రంగస్థల గురువులకు నివాళులు అర్పించారు. గడ్డం లాలయ్య సమర్పణలో సినీసంగీత విభావరి జరిగింది. అయోధ్య, మాన్‌సింగ్, రమాదేవి పాటలను ఆలపించారు. డా.పులిగడ్డ హనుమంతశర్మ చే ఆంజనేయ ఏకపాత్రాభినయం, వేదవ్యాస వెంకటేశు ఆధ్వర్యంలో దుర్యోధన పాత్ర, దొంతి జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణపాత్ర, రాజుచే అర్జునుడు పాత్ర అభినయ ఘట్టాలను ప్రదర్శించారు. పౌరాణిక పద్యగాన ఘట్టాలు విశేషంగా అలరించాయి. ఎం.భాస్కర్‌రావు సంగీత దర్శకుడు, బి.పరమేశ్ మేకప్ , ఎం.రమణాచారి వ్యాఖ్యాతలను ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని కల్పన కళానికేతన్ అధ్యక్షులు దొంతిజంగయ్యగౌడ్ నిర్వహించారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ 1, యూనిట్ 2, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం, హెల్త్ చెకప్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జోత్స్న ప్రభ ప్రారంభించి, మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, రక్తం దానం చేయడం ద్వారా ఎలాంటి నష్టం లేదని సూచిస్తూ రక్తదానం చేసిన విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ విడిజి 1 గవర్నర్ డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలు కావచ్చని యువతి, యువకులు, విద్యార్థులు, వలంటీర్లు మూడు నెలల విరామంతో ఎన్నిసార్లైనా రక్తదానం చేయవచ్చని చెప్పారు. రక్తదాన శిబిరంలో 40 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహ, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ మధు ధర్మపురి, అధ్యాపకులు డా. ఇందిరా, డా. శ్రీపతి నాయుడు, డా. సుబ్రమణ్యం, డా. అపర్ణ చతుర్వేది, డా వెంకటేశ్వర్లు, ఎన్. బాల,డా. వి నాగరాజు, డా. జి శశిధర్, రమాదేవి, మల్లేశం, సత్యనారాయణ, విద్యాసాగర్, శేఖర్, యాదగిరి, గీతానా యక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఈ. యాదగిరి రెడ్డి, డా.ఎస్ శారదా దేవి, లైబ్రేరియన్ డాక్టర్ ఏ దుర్గాప్రసాద్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు జి సారంగపాణి, మహేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, సురేందర్, లింగయ్య, దార్ల శ్రీనివాస్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక కబ్జాకు పాల్పడుతున్న ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ పాత కోర్ట్ భవనం ఎదురుగా ఉన్న స్మశానవాటిక స్థలాన్ని ఇటీవల కొందరు వ్యక్తులు తప్పుడు సర్వే నంబర్లతో కబ్జా చేస్తున్నట్లు దాయర్ గూడా బస్తీ వాసులు స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకొచ్చారు. ద శుక్రవారం ఉదయం స్థానికులు బస్తీవాసులతో కలిసి స్మశానవాటికను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 200లో సుమారు ఐదు ఎకరాలకు పైగా భూమినీ స్మశాన వాటిక కోసం వదలటం రెవెన్యూ రికార్డులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు శ్మశాన వాటిక అధీనంలో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటని అన్నారు. కబ్జాదారులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. జిహెచ్ఎంసి, రెవెన్యూ, పోలీసు అధికారులు ఈ విషయమై తగిన విచారణ చేసి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశాంత్ నగర్ ప్రాంతంలో నాలాలు స్మశాన వాటికలను కబ్జా చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# వనస్థలి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో బ్రైడల్ జ్యువెల్లరీ షో

**▶▶ 25 అక్టోబర్ నుండి నవంబర్ 3 వరకు ▶▶ కళాత్మకంగా రూపొందించిన ఆభరణాల ప్రదర్శన**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతి పెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ బ్రైడల్ జ్యువెల్లరీ షోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వనస్థలిపురం షో రూంలో ప్రారంభించారు. ఈ బ్రైడల్ జ్యువెల్లరీ షో 25 అక్టోబర్ నుండి నవంబర్ 3వ తేదీ 2024 వరకు కొనసాగుతుందని ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తు నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయని తెలిపారు. నేడున్న సమాజంలో ఆచార వ్యవహారాలు, సంస్కృతిక సంప్రదాయాలతో ఏ కార్యమైనా పెద్ద వేడుకగా నిర్వహించుకోవడం జరుగుతుందని, అలాంటి వేడుక అసాధారణ పరిస్థితిని సైతం సానుకూల మార్గంలో ముందుకు తీసుకువెళ్తూ నేటి వధువు కోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఒక సరికొత్త ధోరణి నెలకొల్పిందని, తన వివాహం తనకెప్పటికి సుమధురమని బావించేలా షో ద వే సందేషంతో ముందుకు వచ్చిందన్నారు. కొత్త పెళ్లి కూతురి అందచందాల నుండి పొంఇన ప్రేరణతో విస్మయ పరిచే ఆబఅనాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా మలబార్ గోల్డ్ అండ్ జ్యువెల్లరీ ప్రదర్శిస్తోందని స్టోర్ హెడ్ ఇషాక్ తెలిపారు. దేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ జ్యువెల్లరీలలో ప్రతి 50 వేల రూపాయల విలువైన బంగారు ఆబరణాల కొనుగోలుపై 2 వందల మిల్లీ గ్రాముల గోల్డ్ కాయిన్ డైమండ్ జ్యువెల్లరీ కొనుగోలుపై 4 వందల మిల్లీ గ్రాముల గోల్డ్ కాయిన్ అదనంగా పొందవచ్చని వారు తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్




నిబద్దతలో భాగంగా తమ వినియోగాదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందని, ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శకత ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటపుడు బంగారానికి వంద శాతం విలువ, వజ్రాభరణాల పై వంద శాతం విలువ లభిస్తుంతని తెలిపారు. బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, ధృవీకరించిన వజ్రాభరణాలు, బై బ్యాక్‌గ్యారంటీ, నాణ్యతకు తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాలం నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను మలబార్ గోల్డ్ అండ్ జ్యువెల్లరీ అందిస్తుందని ఈ సందర్భంగా ప్రతినిధులు తెలిపారు.

# ఎస్ఎస్ఎస్‌వి పాఠశాల విద్యార్థుల మరో ఘన విజయం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు విద్యారంగంలోనే కాక క్రీడారంగంలో కూడా ముందుకు దూసుకెళ్తున్నారు అనడానికి నిదర్శనం, నిన్న డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన ఇంటర్ స్కూల్ కాంపిటీషన్ లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు .కరాటే అండర్- 12 బాలికలకు నిర్వహించిన పోటీలో ఏడవ తరగతి చదువుతున్న యశస్వి బంగారు పతకాన్ని ,పి.యుతిక రజత పతకాన్ని, ఆరో తరగతి చదువుతున్న సిరి శ్రీ కాంస్య పతకాన్ని సాధించారు. కరాటే అండర్- 12 బాలురకు నిర్వహించిన పోటీలో ఏడవ తరగతి చదువుతున్న డానీ పునీత్ రాజ్ కాంస్య పతకాన్ని సాధించాడు. పాఠశాల వ్యవస్థాపకులు మరియు చైర్మన్ శిరీష శంకర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి విజయాన్ని సాధించిన విద్యార్థినీ ,విద్యార్థులను, కరాటే గురువుగారిని అభినందించారు. ఉన్నత విద్య ను అందిస్తూ క్రీడల్లో ప్రోత్సహిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలు హర్షనీయం, అభినందనీయం.



కాప్రా,మేజర్ న్యూస్..ఉస్మానియా యూనివర్సిటీ నూతన వైస్ చాన్స్ లర్ గా పదవీ బాధ్యతలు చేపట్టీన ప్రొఫెసర్ ఎం కుమార్ ను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి లు మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,గంధం నాగేశ్వర్ రావు,సాయిజెన్ శేఖర్,కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోచేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపుంర,మేజర్‌న్యూస్ః యువత ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాదిని ఎంచుకోవడం ద్వారా ఉన్నతులుగా ఎద గాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. బిఎన్‌రెడ్డినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌కె బింజ్ గెలాక్సీ ద ప్రైవేట్ థియేటర్‌ను ఆయన ముఖ్య అతిదిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టదల, కసితో పని చేస్తే ఏదైనా సాధించవచ్చని తద్వారా ఫలితం తప్పకుండా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి కృష్ణ, బిజపి నాయకులు బొమ్మ రఘురామ్‌నేత, పవన్‌రెడ్డి, కిషోర్, సురేష్‌కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా...మర్రి శ్రేయరెడ్డి పెళ్లి వేడుక ప్రారంభం

## హాజరైన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, మమత దంపతుల ఏకైక కుమార్తె మర్రి శ్రేయారెడ్డి పెళ్లి వేడుకలు ఘనంగా ఆరంభమైనాయి. ఈ నెల 27 వ తేదీ ఆదివారం జరగనున్న ఆమె వివాహం సందర్భంగా ఇప్పటికే సంగీతోత్సవ్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలో భాగంగా శుక్రవారం ఆమెను పెళ్లికూతురుగా చేసిన వేడుకకు పలువురు హాజరైనారు. మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్, ఓబీసీ కన్వీనర్ పి.కిరణ్ కుమార్ తదితరులు హాజరై పెళ్ళి కుమార్తె శ్రేయారెడ్డిని ఆశీర్వదించారు.

# పేదల ఇండ్లను కూల్చితే సహించం ..

- మూసీ బాధిత ప్రజల పక్షాన నిలబడతాం
- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :మూసీ నది ప్రక్షాళన, అభివృద్ధి పేరుతో పేదల ఇండ్లు కూల్చొద్దని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. మూసీ బాధిత ప్రజల పక్షాన ఆమ్ ఆద్మీ పార్టీ ఉంటుందని అయన అన్నారు. శుక్రవారం డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతృత్వంలో ఆప్ ప్రతినిధి బృందం చాదర్ ఘాట్, మూసి నది ఒడ్డున కూల్చిన పేదల ఇళ్లను పరిశీలించారు. బాధితులను పరామర్శించి అండగా ఉంటామని వాటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. మూసి ఒడ్డున దశాబ్దాలుగా ఉంటున్న పేద ప్రజలు ఆక్రమణదారులు కాదని, మున్సిపల్ పన్నులు, విద్యుత్ బిల్లులు కడుతూ జీవిస్తున్నారని ఆగ్రహించారు. పబ్లిక్ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎలా ఇళ్ళు కూల్చుతారని నిలదీశారు. పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపకుండా రోడ్డున పడేయడం అన్యాయం అన్నారు. తాము మూసీ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి డీపీఆర్ ప్రదర్శించి వారి సలహాలు సూచనల మేరకు ముందుకు వెళ్లాలని అయన సూచించారు. మూసి బాధితులకు న్యాయం చేయాలనీ కోరుతూ బాధితులతో కలసి ఈ నెల 28 న హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశం నిర్వహిస్తున్నామని డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎంఎ. మజీద్, సోలొమన్ రాజ్, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, అఫ్స సలాం, కాలిం బాబా, నేతలు శివాజీ, కొడంగల్ శ్రీనివాస్, ఇస్మాయిల్, రాకేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్ లో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మూడువేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, మొయిజుద్దీన్, విటల్ రెడ్డి, కనకయ్య, సయ్యద్ ఐజాజ్, మస్తాన్ రెడ్డి, నజీర్, ఇర్ఫాన్, శివ చౌదరి, సంతోష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నొప్పులకు ఆధునిక పద్ధతులతో చికిత్సలు : డా. నాగలక్ష్మి

- దీర్ఘకాలిక, తీవ్రమైన నొప్పులపై రెండు రోజుల పాటు కిమ్స్‌లో వర్క్ షాప్,
- మూడో రోజు ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో..
- కెడవర్ పైన శిక్షణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: మారుతున్న చికిత్స విధానాలతో వైద్యరంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. దీర్ఘకాలిక, తీవ్రమైన నొప్పికి చికిత్స చేయడంలో వస్తున్న ఆధునిక పద్ధతులపై మత్తు మందు వైద్య నిపుణులు, పెయిన్ ఫిజిషియన్ల కోసం కిమ్స్ ఆస్పత్రిలోని డిపార్ట్మెంట్ ఆఫ్ పెయిన్ మెడిసిన్ అండ్ ఎనస్థీషియాలజీ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు వరాప్ నిర్వహించారు. నొప్పి నివారణకు అందుబాటులో ఉన్న చికిత్స విధానాలపై వైద్య నిపుణులను అప్డేట్ చేయడం, రోగులవారీగా ఎవరికి అవసరమైన నొప్పి నివారణ పద్ధతులు వారికే అందజేసేలా శిక్షణ ఇవ్వడం ఈ వరాప్ లక్ష్యం. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎనస్థీషియాలజీ హెచ్ఓడీ డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పెరిఆపరేటివ్ సెటప్, దీర్ఘకాలిక నొప్పినివారణ క్లినిక్లలో..నొప్పిన సమర్ధంగా తొలగించడానికి అల్ట్రాసౌండ్, ఫ్లూరోస్కోపీల విస్తృఎత వాడకంపై మేం ప్రధానంగా దృాఎష్టిపెట్టాం అన్నారు. అవగాహన పెంపొందించ డానికి,విజ్ఞానం చేరవేయాడానికి మేం ఒక ప్లాట్ ఫాం సృా ఎష్టించడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించు కున్నాం అని తెలిపారు. అనుభవజ్ఞులైన మా ఫ్యాకల్టీ నుంచి రియల్-టైం ఇమేజింగ్ పద్ధతుల గురించి నేర్చుకోడానికి హాజరైనవారికి ఒక అవకాశం లభించిందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సిఎండి డాక్టర్. భాస్కర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాష్ట్రంలో, రాష్ట్రం వెలుపల ఉన్న అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో ఈ వరా వ్న ఎనస్థీషియాలజీ విభాగాధిపతి డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి, నేతృాఎత్వంలో కన్సల్టెంట్ పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ నాగలక్ష్మి పట్నాల, ఉస్మానియా మెడికల్ కాలేజ్ అనస్థీషియాలజీ విభాగం నుండి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. శ్రీదేవి నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ,విజ్ఞానాన్ని పంచుకోవడం, శిక్షణ అందించడానికి ఒక వేదికను ఏర్పాటు చేయడానికి కిమ్స్ ఆస్పత్రి సిద్ధంగా ఉంది అన్నారు . రోజువారీ చికిత్సలు చేయడంతో పాటు..శిక్షణ అవకాశాలు కల్పించడానికీ మేం ఎప్పుడూ కట్టుబడి ఉన్నాం. తీవ్రమైన, దీర్ఘకాలిక నొప్పి నివారణ చికిత్స వల్ల నొప్పి తగ్గుతుంది, ఫలితం గా పనితీరు మెరుగుపడి, జీవన నాణ్యత పెరుగుతుంది. సాధారణ చికిత్స విఫలమైనప్పు డు, శస్త్రచికిత్స చేయించుకోవడం కుదరనప్పుడు అవి ఉపయోగపడతాయి. ఫ్లూరోస్కోపీ, అల్ట్రాసౌండ్ తో రియల్ టైమ్ ఇమేజింగ్ చికిత్స లో భద్రత, సమర్థతను పెంచుతుందని వివరించారు. రెండు రోజుల పాటు కిమ్స్ ఆస్పత్రి లో వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, మూడో రోజు ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో కెడవర్ మీద శిక్షణ చేస్తారని వెల్లడించారు. ఈ వర్క్ షాప్ అనస్థీషియాలజిస్టులు, పెయిన్ ఫిజిషియన్ల విద్యా అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుంది. నరాలను గుర్తించడంలో రియల్ టైమ్ ఇమేజింగ్ ను అల్ట్రాసౌండ్ అందిస్తుంది. తీవ్రమైన గాయాలైనప్పుడు నొప్పిని వారణ పద్ధతులు అందించడానికి, పెరిఆపరేటివ్ ఎనల్జీసియాకు ఇది ఉపయోగపడుతుంది. హైరిస్క్ ఉన్న పేషెంట్లలో జనరల్ ఎనస్థీషియాకు ఇది మంచి ప్రత్యామ్నాయం. వెన్నునొప్పి, న్యూరోపతిక్ నొప్పి, కేన్సర్ నొప్పి లాంటి దీర్ఘకాల సమస్యలు సంప్రదాయ వైద్యంతో తగ్గవు. వాటిని పెర్క్యుటేనియస్ చికిత్సలతో సమర్థవంతంగా నయం చేయొచ్చు. ఫ్లూరోస్కోపీ, అల్ట్రాసౌండ్ ఉపయోగించడం వల్ల భద్రత పెరుగుతుంది. ఈ వర్క్ షాప్ తీవ్రమైన, దీర్ఘకాలిక నొప్పి చికిత్సలతో గురించి కెడావర్,వాలంటీర్ల రియల్-టైం ఇమేజింగ్ ద్వారా అవసరమైన సెషన్లతో తగిన అనుభవాన్ని అందిస్తుందని ఆమె అన్నారు.

## మూసీ నది పునర్జీవం కోసం సౌత్ కొరియా సియోల్ వెళ్లొచ్చిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డికి ఘన స్వాగతం



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక బ్యూఎందం మూసీ నది వునరుజ్జీవం ప్రాజెక్టును వేగవంతం చేయడంలో భాగంగా, సౌత్ కొరియా సియోల్ నగరంలోని నదుల నిర్వహణ విధానాలను అధ్యయనం చేసి తెలంగాణకు తిరిగి వచ్చిన జీహెచ్ఎంసీ గౌరవ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి , రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఏ. సన్నీ కుమార్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, దీపక్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రోగికి 'మైనంపల్లి' అండ

### పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరం : పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడే పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ కోరారు. మౌలాలి షఫీనగర్ కు చెందిన మహ్మద్ ఇనాయత్ అలీ కుమార్తె హుస్నా బేగం గత కొద్ది కాలంగా క్రానియోటమీ అనే మెదడుకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నారు. ఆమె అనారోగ్య సమస్యను స్థానిక కాంగ్రెస్ నాయ కులు, మైనంపల్లి హన్మంతరావు దృాఎష్టికి తీసుకు వెళ్ళగా,ఆయన వెంటనే స్పందించా రు. బాధితురాలు చేత సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించి, రిఫర్ చేశారు. దీనిని పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ ద్వారా బాధితురాలి వైద్య చికిత్స నిమిత్తం రూ 2,50,000లు మంజూరు చేశారు. శుక్రవారం మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, నాయకురాళ్ళు శోభారాణి, షేక్ జాన్ బీ, మల్లేష్, హరీష్, సురేష్ తదితరులు బాధితురాలు ఇంటికి వెళ్లి ఆమెను పరామ ర్శించారు. సంబంధిత సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓసీ పత్రాలను ఆమెకు అందచేశారు. మానవత్వం తో వెంటనే స్పందించి తన వైద్య చికిత్స కోసం రెండున్నర లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన సీఎం రేవంత్ రెడ్డికి, సహకరించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు బాధితురాలైన కుహుస్నా బేగం కృా ఎతజ్ఞతలు తెలిపారు

## ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కు చెందిన నాంచారమ్మ, కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్ కి చెందిన మణి లకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 1,20,000/- ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం మంజూరైంది. ఈ సందర్భంగా శుక్రవారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆయన నివాసంలో లబ్దిదారులకు ఒక్కరికి రూ. 60 వేల రూపాయల చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్,సజీవ రెడ్డి,పోతుల రాజేందర్ , గ్రా ఇబ్రహీం ,సాంబయ్య,ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి,మనోజ్, వెంకటేశ్వర రెడ్డి, దేవా ,హరిప్రకాష్ ,వెంకట రాంబాబు, బాలరాజు, వెంకటేశ్వరరావు, సంఘం మహేష్,యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే కేపిహెచ్బి డివిజన్ అభివృద్ధి చేశాం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే కేపిహెచ్బి డివిజన్ ను ఎంతో అభివృద్ధి చేశామని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కెపిహెచ్బి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్ 7వ ఫేస్ లోని దోబీ ఘాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కెపిహెచ్బి డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా అన్ని ప్రాంతాల్లోని దోబిగాట్లను అభివృద్ధి చేశామన్నారు. పార్కులు, ఫ్లై ఓవర్లు, ఇండోర్ స్టేడియంలు వంటి మౌలిక సదుపాయాలు ప్రజలకు అందించామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేయడానికి తామెంతో కృషి చేస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, డిఈ. శ్రీదేవి, ఏఈ .సాయి ప్రసాద్, ధోబి ఘాట్ నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.



## సైరన్ వాహనాల కోసం ప్రత్యేక డ్రైవ్ తనిఖీ

### - మహంకాళి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉపశంకర్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; మహంకాళి ట్రాఫిక్ ఎస్హెచ్ఓ ఉపశంకర్ ఆధ్వర్యంలో ఆయన బృాఎందం సైరన్తో వాహనాలకు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ఆయా వాహనాల్లోని సైరన్ పరికరాలను తొలగించి సుమారు 6 వాహనాలపై కేసులు నమోదు చేశారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం...

- రక్తదాతలను ప్రశంసించిన ప్రొ వీసీ డీ.ఎస్.రావు - ప్రశంసా పత్రాలను అందజేసిన రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి విద్యార్థి చేసే రక్తదానం ఆపదలో ఉన్న మరో వ్యక్తి లేదా వ్యక్తులకు ఉపయోగపడుతుందని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), చరైవేతి విద్యార్థి విభాగాలు శుక్రవారం సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ట్రస్టు సౌజన్యంతో, 'రక్తదానం చేయండి, జీవితాన్ని దానం చేయండి' ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమం,రక్తదానం ద్వారా ప్రాణాలను రక్షించే ప్రభావం గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది నుంచి విశేషమైన స్పందన కనిపించింది. ఈ శిబిరాన్ని నిర్వహించడంలో విద్యార్థుల అంకితభావాన్ని ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రశంసించారు. ఇలాంటి మానవతా ప్రయత్నాలలో నిరంతరం పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు. రక్తదానం విలువను నొక్కి చెబుతూ, ఇందులో స్వచ్ఛందంగా పాల్గొన్న వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, రక్తదానం విశిష్టత, తద్వారా దాత, గ్రహీతలు ఇద్దరికీ ఒనగూరే ప్రయోజనాల గురించి వివరించారు. దాతలకు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, విద్యార్థి నాయకులతో కలిసి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ శిబిరంలో 300 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించినట్టు ఎన్టీఆర్ ట్రస్టు వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ శైలజ, అడ్మినిస్ట్రేషన్ హెడ్ మాధవి తెలియజేశారు. రక్తదానాన్ని 'జీవిత బహుమతి'గా వారు అభివర్ణిస్తూ, ప్రతి దానం వివిధ వైద్య పరిస్థితులకు చికిత్స చేయడానికి ఎర్ర రక్తకణాలు, ప్లేట్-లెట్లు, ప్లాస్మాను అందించడం ద్వారా చాలామంది జీవితాలను కాపాడవచ్చని చెప్పారు.

## విద్యారంగంలో సమూల మార్పులకు మార్గనిర్దేశర్శకాలు : టీపీసీసీ లేబర్ సెల్ సప్పిడి భాస్కర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కందాడి జ్యోత్స్నా శివారెడ్డికి టీపీసీసీ లేబర్ సెల్ తరపున సప్పిడి భాస్కర్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమ%శీ% కోసం విద్యారంగాభివృద్ధి, నాణ్యమైన విద్యా వ్యవస్థ రూపొందించేందుకు, అంతర్జాతీయంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు, సవాళ్లను పరిగణలోకి తీసుకుని పాఠ్యంశాల అభివృద్ధి, పరీక్ష సంస్కరణలు, ప్రీప్రైమరీ విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య నుండి విశ్వ విద్యాలయాల వరకు విద్యా వ్యవస్థకు సంబందించిన అన్ని రంగాలకు పునాది నైపుణ్యాలు, విధానాలు, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి పునర్నిర్మాణానికి మార్గ దర్శకాలను నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా సంస్థలను తనిఖీ చేయడం రిజర్వేషన్లు, అడ్మిషన్స్, ఫీజులు, ఉన్నత విద్య ప్రవేశాలు, ర్యాగి%శీ%గ్ మరియు వేది%శీ%పుల పిర్యాదులపై పరిష్కారం, క్రమశిక్షణ చర్యలు, తెలుగు బాషా, సంస్కృతిని ప్రోత్సహించడం వంటివి, విద్యా కమిషన్, ప్రభుత్వం తరపున తెలంగాణలో విద్యార్థులందరికీ న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, ఎ. శ్రీధర్ గౌడ్, మహేష్, తదితరులు ఉన్నారు.

## అతి వేగం అంతిమ ప్రయాణం అవుతుంది : బేగంపేట టిటిఐ ఎసిపి ఎన్. వెంకటేశ్వర్లు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎ.సి.పి ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్ మరియు ట్రాఫిక్ అడిషనల్ సి.పి. విశ్వ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం అబిడ్స్ లోని అరోరా పి. జి. కాలేజీ విద్యార్థులు 400 మందికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏ సి పి మాట్లాడుతూ.. ఇన్స్టాగ్రామ్ రీల్స్ కోసం యువత స్పోర్ట్స్ బైక్స్ విన్యాసాలు చేయడం చాలా ప్రమాదకరం అన్నారు. ఎంతో మంది యువత బైక్ విన్యాసాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. ఎవరైనా వాహనాన్ని పబ్లిక్ మార్గంలో రాష్ లేదా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేసి మానవ ప్రాణానికి హాని కలిగించడం, లేదా గాయం కలిగిస్తే సెక్షన్ 281 బిఎన్ఎస్ తో పాటు 177 (నేరాల శిక్షకు సాధారణ నిబంధన) ఎంవి చట్టం కింద కూడా కేసు నమోదు చేస్తారనీ తెలిపారు. దీనికి ఆరు నెలల జైలు మరియు 1000 జరిమానా లేదా రెండు ఉంటాయి అని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా



తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం మరియు రోడ్డు మీద ఆదమరచి డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకు ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. ఈ సందర్భంగా బేగంపేట టిటిఐ ఇన్స్ట్రక్టర్ వి .రాంచందర్ మాట్లాడుతూ .. ఈ సంవత్సరం 1700 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి టి.టి.ఐ బేగంపేట నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రదోష చంద్ర పట్నాయక్ , ఎచ్.ఓ.డి. లు జి. దీపికా, విజయశ్రీ వారి సిబ్బంది, కృష్ణ , అబ్దుల్ మాజిద్ హెచ్. జి. అధికారి టిటిఐ బేగంపేట మరియు హీరో మోటోకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ సూపర్వైజర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ బాధితులకు అండగా బీజేపీ..

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని బీజేపీ నేతలు భరోసా ఇచ్చారు. మూసీ బాధితులకు అండగా ఇందిరాపార్కు వద్ద బీజేపీ మహా ధర్నా నిర్వహించింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదినెలలు పూర్తి కావొస్తుందని, ఒక్క ఇంటికైనా భూమి పూజ జరగలేద ని బీజేపీ కేంద్రమంత్రి , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ.కిషన్రెడ్డి ఆరోపించారు. పేదలకు ఇళ్ళు కట్టించకుండా, తమ రక్తాన్ని చెమటగా మార్చి నిర్మించుకున్న పేదల ఇళ్ళను కాంగ్రెస్ప్రభుత్వం కూలుస్తుందని ఆరోపించారు. ఏదలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చే సారు. మూసీ సుందరీకరణ పునరుజ్జీవం పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇండ్లను కూల్చుతూ చేస్తున్న విధ్వంసకాండను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ఎమ్మెల్యేలు,ఎంపీలు ముఖ్యనాయకులు ఈ ధర్నా లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మూసీ బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బీజేపీ నేతలు- నగేశ్, మహేశ్వర్రెడ్డి, రాకేశ్రెడ్డిలు పాల్గొన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ప్రభుత్వమే రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించిందని, మూసీ కలుషితం కావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. 12 పరిశ్రమలకు సంబంధించిన మురికినీరు మూసీలో కలుస్తుందని అన్నారు.విదేశాల్లో పర్యటిస్తున్న మంత్రులు మూసి నదిపారుతున్న బస్తీల్లో పర్యటించి ప్రజల బాధలను తెలుసుకోవాలని కోరారు.మూసీ ప్రక్షాళన పేరుతో చేయబోయే అప్పులు తరువాత కట్టాల్సింది ప్రజలే నని, గతంలో కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ అప్పులు చేసిందని బండి సంజయ్ ఆరోపించారు. సోనియా గాంధి అల్లుడు కోసమే ఈ మూసీ ప్రక్షాళన ముందుకు తెచ్చారని ఆరోపించాడు బండిసంజయ్.ప్రజలకు అండగా బీజీపీ నిలుస్తుందని బండిసంజయ్ భరోసా ఇచ్చారు.బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మూసీ ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కూల్చివేతలపై మండిపడ్డారు. హైడ్రా తోకముడిచిందని, మూసీ ప్రాంత ప్రజల ఇళ్ళుకూల్చివేతలు ఆగిపోతాయని బీజేపీ ప్రజలకు అండగా ఉంటుంని భరోసా ఇచ్చారు.

## మా భూమిలో ప్రహరీ గోడ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి : మాజిద్ షరీఫ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి తిరుమల్ నగర్ సమీపంలోని వివిధ సర్వే నెంబర్ లలో విస్తరించి ఉన్న మా భూమిలోకి అక్రమంగా చొరబడి దాని చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను కూల్చి వేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని అత్తాపూర్కు చెందిన హాజిబేగం కుటుంబీకుడు మాజిద్ షరీఫ్ కోరారు. ఈ విషయమై మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆయన శుక్రవారం మౌలాలి ఆర్టీసీ కాలనీలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మల్కాజిగిరి మండల పరిధిలోని మౌలాలి తిరుమలనగర్ సమీపంలోని 398, 399, 409, 410 సర్వే నెంబర్ లలో 19 ఎకరాలు భూమిని కొందరు ఆక్రమించుకున్నా రని వాపోయారు. మాకు వారసత్వంగా వచ్చిన వందలాది ఎకరాల భూమిలోని పిల్లి నర్సింగ్ రావు నగర్ లో సైతం పేదలకు ఇళ్ళు స్థలాలు కావాలంటే నాలుగు ఎకరాల భూమిని ఉచితంగా తామే ఇచ్చామన్నారు. అయితే మల్కాజిగిరిలో మా భూముల విషయాన్ని పెద్ద అంశంగా చిత్రీకరిస్తూ తమపైనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.మా భూములను కాపాడు కోవటం అది మా బాధ్యత అని ఎట్టి పరిస్థితిల్లోనూ భూ కబ్జా దారులను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తమపై చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.మా భూములు ఆక్రమించుకున్న వారిపై, గోడ కూల్చి వేసిన వారిపై ఇటీవలే తాము మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. భూముల వివాదం ఏది ఉన్నా కోర్టు ద్వారానే తేల్చుకోవాలని మాజిద్ షరీఫ్ సూచించారు

## ఐఈఈఈ ఇండస్ట్రీ కాన్క్లేవ్ - పరిశోధన నుండి పారిశ్రామిక మార్గం వరకు



హైదరాబాద్, మేజర్ న్యూస్: డాక్టర్ వి. ఎస్. కె. మూర్తి బలిజేపల్లి ఆధ్వర్యంలో ఐఈఈఈ ఇండస్ట్రీ రిలేషన్స్ కమిటీ నిర్వహించిన ఐఈఈఈ ఇండస్ట్రీ కాన్క్లేవ్ – పరిశోధన నుండి పారిశ్రామిక మార్గం వరకు శుక్రవారం హొటల్ టూరిజం ప్లాజా, బేగంపేట, హైదరాబాద్లో విజయవంతంగా ముగిసింది. ఐఈఈఈ హైదరాబాదు విభాగం, ఐఈఈఈ ఆర్10 ఏసీఈఐ డబల్యు ఐఈ ఎజి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం, విద్యా రంగం, పరిశ్రమ, ప్రభుత్వ రంగాల నుండి ప్రముఖులను ఒకే వేదికపై కలిపింది, విద్యా పరిశోధనలను పారిశ్రామిక అనువర్తనాలలోకి మార్చడం అనే లక్ష్యంతో వీరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె. శ్రవణ్ కుమార్, ఐఏఎస్, సంయుక్త కార్యదర్శి, భారత ప్రభుత్వం (2014 బ్యాచ్) హాజరై, పరిశోధన, పారిశ్రామిక సంబంధాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వ సమర్థవంతమైన పాత్రపై చర్చించారు. "స్టార్టప్ ఇండియా", "నిధి" వంటి ప్రభుత్వ పథకాలు పరిశోధనలను సమాజానికి ఉపయోగపడే విధంగా అందించడంలో ఎంతగానో దోహదం చేస్తున్నాయని వివరించారు.ఐఈఈఈ హైదరాబాదు విభాగం చైర్ వై. విజయలత ప్రత్యేక అభినందనలు అందిస్తూ కార్యక్రమంలో పరిశోధనలను ఆచరణలోకి తీసుకురావడం, పారిశ్రామిక రంగంలో సాంకేతికతను అందించడానికి పరిశోధకులు, పారిశ్రామికవేత్తల మధ్య ఉన్న గ్యాప్ తగ్గించే అంశాలు చర్చించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత వ్యక్తులు, పరిశోధకులు ముఖ్యంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఇండస్ట్రీ రిలేషన్స్ చైర్ డాక్టర్ వి. ఎస్. కె. మూర్తి బలిజేపల్లి ముఖ్య వక్తగా పాల్గొని పరిశోధనలను సమాజంలో ప్రాముఖ్యత పొందే విధంగా మార్చడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే, సిలికాన్ ల్యాబ్స్ నుండి సీనియర్ డైరెక్టర్ ఎన్. వెంకటేష్ " సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు %-% తి. జగత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ టీఎస్ ట్రాన్స్కో మాజీ డైరెక్టర్, చైర్ సెలియా షహ్నాజ్ %-% పరిశోధన, పారిశ్రామిక రంగాల మధ్య ఉన్న అంతరాలను తగ్గించడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాలపై చర్చించారు.

# పేదల ఇళ్ళు కూల్చి వేస్తామంటే సహించేది లేదు

## బీజేపీ మహాధర్నాలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి







మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మూసీనదిలోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోకుండా, ముందుగానే అక్కడున్న పేదల ఇళ్ళు నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామంటే సహించేది లేదని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి హెచ్చరించారు. మూసి నిర్వాసితులకు అండగా శుక్రవారం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకులు, బాధితులతో కలిసి కార్పొరేటర్ ఈ మహాధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానంరాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వాజ్ పేయి నగర్, దీన్ దయాళ్ నగర్,వినాయక్ నగర్ లను అభివృఎద్ధి చేసింది బీజేపీయే అన్నారు. ఇక్కడి పేదలు,మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచి వారి తరవున బీజేపీ నేతలు పోరాటం చేస్తేనే, నేడు ఇవి బస్తీలు,కాలనీలుగా రూపాంతరం చెందాయన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల నమ్మకం బీజేపీనే అని, మాట ఇస్తే చేస్తుంది, వారి కోసం నిరంతరం పోరాడుతుందనే నమ్మకం ఆనాటి నుంచి భాగ్య నగర ప్రజలకు ఉందన్నారు. ఆ నమ్మకమే నేడు మూసీ బాధితులకు, హైడ్రా బాధితులకు ఉందని, అదే బీజేపీ పట్ల మరింత ఆదరణకు నిదర్శన మైందన్నారు. భాగ్య నగరంలోని మూసీనది, ఇతర చెరువుల సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని,ఆ వంకన పేదల ఇళ్ళు కూలిస్తే ఉద్యమిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో 90 శాతం మంది ప్రజలు కాయకష్టం చేసి, పైసా పైసా కూడబెట్టుకుని ఆ డబ్బులతో తమ స్వంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి స్థలాలు కొనుక్కొని, ఇళ్లుకట్టుకున్న వారేనన్నారు. అదే విధంగా మూసీనదీ, మల్కాజిగిరి బండచెరువు, రామకృఎష్ణా పురం చెరువుల్లోకి మురుగు నీరు చేరకుండా చేయాలని, ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్య లను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలులో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ, హైడ్రా పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా వారి ఇళ్ళను కూల్చాలని చూస్తే బీజేపీ పార్టీ చూస్తూ ఊరుకోదని, వారికి న్యాయం జరిగే వరకూ తాము పోరాడతామని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఉమ మహేశ్వరి, గోపాల కృఎష్ణ యాదవ్, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్ , నాయకులు సాయిసురేష్, శ్రీకాంత్ యాదవ్, శ్రీధర్ బాబు, గోపాల్, శ్రీధర్ రావు, జ్యోతిర్మయి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివారణకు స్టెరిలైజేషన్ అధిక సంఖ్యలో చేపట్టాలి

## అధికారులను ఆదేశించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో కుక్కల బెడద నివారణకు స్టెరిలైజేషన్ అధిక సంఖ్యలో చేపట్టాలని జీహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కమిషనర్ ఎల్బీనగర్ జోన్ ఫతుల్లగూడ జంతు సంరక్షణ కేంద్రాన్ని, డాగ్ క్యాచింగ్ వెహికల్, కుక్కల ఆపరేషన్ థియేటర్, పెంపుడు కుక్కల క్రిమిటోరియం, సి అండ్ డి ప్రాసెసింగ్ ప్లాంట్ లను పరిశీలించారు.కుక్కలను పట్టుకునే వాహనాలు రోజుకు ఎన్ని కుక్కలను పట్టుకుంటున్నారు? రోజుకు ఎన్నింటికి స్టెరిలైజేషన్ జరుగుతున్నాయి అంటూ కమిషనర్ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్ ను అడిగారు. స్టెరిలైజేషన్ చేసిన కుక్కల వివరాలు, జోన్ లోని సర్కిల్ వారీగా పట్టుకున్న కుక్కల వివరాలను డాక్టర్ వకీల్ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... సర్కిల్ వారీగా వెహికల్ ఉన్న నేపథ్యంలో ఎక్కువ మొత్తంలో పట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కుక్కల బెడద, కుక్క కాటు నివారణకు శస్త్ర చికిత్సలు చేసినప్పుడు మాత్రమే ఫలితాలు ఉంటాయన్నారు. అందుకు రోజు వారీగా సమీక్షించి అధిక సంఖ్యలో కుక్కలను పట్టుకునే విధంగా క్షేత్ర స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయాలన్నారు. డాగ్ క్యాచర్ లకు సెట్లను అందజేయాలని సూచించారు. పెట్ డాగ్ ల క్రిమిటోరియం పరిశీలించి నెలకు ఎన్ని జరుగుతున్నాయని నిర్వాహకులను అడుగగా నెలకు సుమారు 30 నుండి 35 వరకు క్రిమిటోరియం చేస్తున్నట్లు వారు కమిషనర్ కు వివరించారు. అనంతరం కమిషనర్ భవన నిర్మాణ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ యూనిట్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా 500 టన్నుల కెపాసిటీ గల నాలుగు భవన నిర్మాణ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి కమిషనర్ కు వివరించారు. రాంకీ ద్వారా జీడిమెట్ల, ఫతుల్లగూడ లలో ఏర్పాటు చేయగా, సోమా శ్రీనివాస్ రెడ్డి ద్వారా శంషాబాద్, తూముకుంట లలో యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిషనర్ వెంట ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, హెల్త్ అడిషనల్ కమీషనర్ పంకజ, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, జోనల్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రంజిత్, హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆశయం మేరకు ప్రజాపాలన అందించేందుకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని గాజులరామారం లోని తన కార్యాలయంలో కలిసి పలు వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం కృఎషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.



# అద్భుతంగా 'ఉమంగ్' వార్షిక క్రీడా దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో 'ఉమంగ్' పేరుతో అద్భుతంగా వార్షిక క్రీడా దినోత్సవం జరిగింది. విద్యార్థుల సర్వతోముఖ అభివృఎద్ధే లక్ష్యంగా క్రీడలు, విభిన్న శ్రేణి అథ్లెటిక్ ఈవెంట్లు, శక్తివంతమైన ప్రదర్శనలతో ఈ వేడుక నిర్వహించారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడా సాధకులను సంస్థ చైర్మన్ సునంద్ సూరపనేని, మేనేజింగ్ డైరెక్టర్ కుమారి సాధన దేవి సూరపనేని సన్మానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని (కేంబ్రిడ్జి 1 నుంచి 8 తరగతులు, సీబీఎస్ఈ 6 నుంచి 10వ తరగతులు) విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. జుంబా డాన్స్, ఫ్లవర్ డ్రిల్, బటర్ఫ్లై డ్రిల్, కరాటే, బాండ్ డ్రిల్, మల్టీ స్పోర్ట్స్ డ్రిల్, శారీ డ్రిల్, జాతీయ సమైక్యత థీమ్, గ్రాండ్ ఫినాలే అసాధారణమైన ప్రదర్శనలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాధన ఇంటర్నేషనల్ స్కూల్ అడ్మిన్ డైరెక్టర్ జీ మురళీ మోహన్, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ శోభ్నా శిరోహి, సీఏఐఈ ప్రిన్సిపాల్ సరిత కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి లత, అకడమిక్ హెడ్ శిరీష కొల్లి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ కార్పోరేటర్ బొంతు శ్రీదేవి అధ్వర్యంలో శుక్రవారం శ్రీకృఎష్ణ కన్వెన్షన్ లో ఇందిరమ్మ కమిటీల సమావేశం నిర్వహించారు. ఆనంతరం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారాంరెడ్డి,మేడ్చల్ ఏంఏంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,పార్టీ డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,పధ్రాన కార్యదర్శి ప్రభుగౌడ్,ప్రభాకర్ రెడ్డి,ఆనంద్ గౌడ్,సత్తిరెడ్డి,సత్తమ్మ,రామారెడ్డి,నీరజ తదితరులు పాల్గోన్నారు.

# చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో వజ్రాల ప్రదర్శన




చందానగర్,మేజర్ న్యూస్ : వాణిజ్యరంగంలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ .బంగారు కొనుగోలుదారుల కోసం ఎప్పటికప్పుడు నూతన ఒరవడికి శ్రీకారం చుడుతోంది. వినియోగదారుల అభిరుచులకనుగుణంగా బంగారు ఆభరణాలను కళానైపుణ్యతతో నాణ్యతగా తయారు చేస్తోంది. శుక్రవారం చందానగర్ షోరూంలో అద్వితీయ మైన్ డైమండ్స్ వజ్రాల ప్రదర్శన నిర్వహించింది.నేటి నుండి 30 అక్టోబర్ వరకు ఈ వజ్రాల ప్రదర్శన షో కొనసాగుతుందని షోరూం హెడ్ దీపక్ కుమార్ తెలిపారు.అనంతరం చందానగర్ శాఖ నిర్వాహకులు దీపక్ మాట్లాడుతూ వినియోగదారులు అన్కట్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండ్ల సమాహారం, వివాహ, పార్టీ సంబరాల కోసం ఎరా అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్టశ్రేణి సమకూర్చినట్లు తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థలో ఎన్నో అద్వితీయమైన ఆకర్షణీయమైన.. బంగారు వజ్రాభరణాలు సరసమైన ధరలకు లభిస్తాయన్నారు.తమ సంస్థ వార్షిక ఆదాయంలో నుంచి సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

# బ్రాహ్మణ అపర కర్మల భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి



## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం కెపీహెచ్బీ కాలనీ పరిధిలో బ్రాహ్మణ అపర కర్మల భవనం వద్ద జరుగుతున్న ప్రహరిగోడ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు మాజీ కార్పొరేటర్ బ్రాహ్మణ సంఘం నేత కాండూరి నరేందర్ ఆచార్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో బ్రాహ్మణుల కర్మల భవనం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. సంగం నేతలు, ప్రతాప్, పంచగంగేశ్వర్ రావు, కృష్ణమాచార్యులు, మూర్తి, విమలా శర్మ, అనంత రామయ్య శర్మ, గిరిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐ పి ఏ చాప్టర్, ప్లాస్టిక్ సర్జన్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ పాదవ్యాధుల సంఘం ఐ పి ఏ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ చాప్టర్, ప్లాస్టిక్ సర్జన్ల అసోసియేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో కలిసినేను విచ్ఛేదనలను నిరోధిస్తాను అనే థీమ్‌తో అవగాహన కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని టి హబ్‌లో విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ప్రభుత్వ అధికారులు, మరియు వైద్య వృత్తి సభ్యులు పాల్గొన్నారు, అంతా నరికివేతలను నివారించడానికి ముందస్తు జాగ్రత్తల ప్రాముఖ్యతను వెల్లడించడానికి ఏకమయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఐ పి ఏ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ చాప్టర్ అధ్యక్షుడు మరియు ఏ డబ్ల్యూ ఎచ్ క్లినిక్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేవీ.ఎన్.ఎన్. సంతోష్ మూర్తి నాయకత్వంలో గత అయిదేళ్లుగా ఐ పి ఏ కార్యకలాపాలలో ఆయన ముందుండి నడిపిస్తున్నారు. ఆయన నాయకత్వంలో ఐ పి ఏ పలు ముఖ్యమైన కార్యక్రమాలను ప్రారంభించింది, ముఖ్యంగా మధుమేహ పాద సంరక్షణ, గాయాల నిర్వహణ, మరియు నరికివేతలను నివారించడానికి విభిన్న వైద్య విభాగాలతో సహకారం. డాక్టర్ మూర్తి కృషి కారణంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో పాద సంరక్షణ గణనీయంగా మెరుగైంది మరియు అనేక రోగులకు లాభదాయకం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామోదర్ తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సీం పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం పై ఆసక్తి వ్యక్తం చేశారు, ముఖ్యంగా అవయవ సంరక్షణ మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి పెట్టిన కార్యక్రమాలు. నివారణ చికిత్స కంటే మెరుగ్గా ఉంటుంది. ఐ పి ఏ తీసుకున్న ఈ కార్యాచరణ దిశగా సరైన అడుగు, అనవసర నరికివేతలు తగ్గడానికి ఇది సహాయపడుతుంది, అని రాజనర్సింహ అన్నారు. డాక్టర్ రాజా సబపతి, గంగా హాస్పిటల్, కోయంబత్తూరు, ప్లాస్టిక్ సర్జరీ డైరెక్టర్ మరియు చైర్మన్, ముఖ్య ప్రసంగం చేశారు. ఆయన నరికివేతలను నివారించడంలో శస్త్రచికిత్స పద్ధతులు మరియు ముందస్తు జాగ్రత్తలు ఎంత ముఖ్యమో వివరించారు. “ప్లాస్టిక్ సర్జరీ మరియు పాద శస్త్రచికిత్స వంటి విభాగాల మధ్య సహకారం సమయోచిత జాగ్రత్తల ద్వారా నరికివేతలను గణనీయంగా తగ్గించవచ్చు,” అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సంతోష్ మూర్తి మరియు డాక్టర్ పలుకురి లక్ష్మి, ఓ ఎం సి లో ప్లాస్టిక్ సర్జరీ ఎచ్ ఓ డి మరియు ఐ పి ఏ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ చాప్టర్ పెట్రన్,



చే నిర్వహించారు. ఈ కార్యక్రమం, ప్రత్యేకించి మధుమేహం బాధితులు మరియు పరిప్రవాహ రోగుల కోసం, నరికివేతలను నివారించడంలో విభాగాల మధ్య సహకార ప్రాధాన్యతను చాటిచెప్పింది. ఐ పి ఏ ప్రధాన బృందంలో డాక్టర్ రెజినాల్డ్ డి. లామ్, ప్రధాన కార్యదర్శి, డాక్టర్ గ్యానేశ్వర్ అత్తూరు, సంయుక్త కార్యదర్శి, డాక్టర్ వి. రాజశేఖర్, శాస్త్రీయ అధిపతి, డాక్టర్ హ్రిషికేశ్ కొరడ, బయోమెకానిక్స్ నిపుణుడు, మరియు అపోలో హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ నిపుణుడు డాక్టర్ ఆశిష్ చౌహాన్ సహా కీలక పాత్ర పోషించారు. వీరి చే నిర్వహించిన ఈ కార్యక్రమం, వివిధ వైద్య విభాగాలలో విద్యా మరియు సహకారం ద్వారా నరికివేతలను తగ్గించడంపై ఐ పి ఏ లక్ష్యాన్ని బలోపేతం చేసింది. నిపుణులతో కూడిన ప్యానల్ చర్చ ఆరోగ్య సంరక్షణ వృత్తిదారులు మరియు పాలసీ నిర్ణేతలకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో నరికివేతలను తగ్గించడానికి అనుసరించదగిన మార్గాలను అందించింది. ఈ చర్చలు ప్రధానంగా ముందస్తు జాగ్రత్తలు, రోగి విద్య, మరియు ప్రారంభ గుర్తింపుపై దృష్టి పెట్టాయి. ఈ కార్యక్రమం, అవయవ సంరక్షణపై మరింత అవగాహన పెంపొందించడానికి వైద్య వృత్తిలోని వారికి పిలుపునిస్తూ ముగిసింది, మరియు త్వరలోనే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు

# టోలిచౌకిలో మల్టీ-స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య సంస్థలలో ఒకటైన కేర్ హాస్పిటల్స్, హైదరాబాద్లోని టోలిచౌకి ప్రాంతంలో అంతర్జాతీయ రోగుల కొరకు అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ క్లినిక్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని కేర్ హాస్పిటల్స్ గ్రూప్ సీఈఓ జస్‌దీప్ సింగ్ ప్రారంభించగా, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, సీఫ్ఓ దీపక్ ఖన్నా, కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సునీత్ అగర్వాల్, పీడియాట్రిక్ సీటీవీఎస్ సర్జరీ విభాగం హెడ్ డాక్టర్ టపన్ కుమార్ దాస్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ లక్ష్మీ నాథ్, కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ కైలేశ్ మిర్చి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శరత్ బాబు, ఆంకాలజీ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ సుధా సిన్హా, సీనియర్ వైద్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. హైదరాబాద్, అంతర్జాతీయ వైద్య పర్యాటక కేంద్రంగా అవతరించడంతో, కీలకమైన వైద్య సేవలు అతి తక్కువ వైద్య ఖర్చుతో అందిస్తూ వివిధ దేశాల రోగులను ఆకర్షిస్తోంది. 2023 సంవత్సరంలో 1.5 మిలియన్లకు పైగా అంతర్జాతీయ రోగులు భారతదేశంలో వైద్యం పొందడం జరిగింది. హైదరాబాద్ నగరంలోని ఆసుపత్రుల్లోని వైద్యులు ముఖ్యంగా అవయవ మార్పిడి, గైనకాలజీ, న్యూరాలజీ, వాస్క్యులర్ %ద% ఎండ్‌వాస్క్యులర్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, న్యూరోసర్జరీ, ఈఎన్టి, కార్డియాలజీ మరియు ఆంకాలజీ వంటి ప్రత్యేక వైద్య సేవల్లో నైపుణ్యం కలిగి ఉన్నందున, ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ మరియు సార్క్ దేశాల నుండి రోగులు ఇక్కడికి వైద్య సేవల కోసం వస్తున్నారు. హైదరాబాద్ వైద్య సాంకేతికత, విశేష అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మరియు రోగులకు అనుకూల వాతావరణం కారణంగా హైదరాబాద్ లోని ఆసుపత్రులు మంచి గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా జస్‌దీప్ సింగ్,శలభ్ డాంగ్,లు మాట్లాడుతూ, టోలిచౌకి ప్రాంతంలో నివసిస్తున్న ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ మరియు సార్క్ దేశాల విదేశీ రోగుల అవుట్‌పేషంట్ ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఈ క్లినిక్ ముఖ్య పాత్ర వహిస్తుందన్నారు. కార్వాన్ నియోజకవర్గం సహా టోలిచౌకి మరియు పరిసర ప్రాంతాల్లో నివసించే అంతర్జాతీయ రోగులకే గాకుండా స్థానిక ప్రజలకు ఈ సెంటర్ కేవలం క్లినిక్ గా మాత్రమే కాకుండా, కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్, ప్రసూతి మరియు స్త్రీ వ్యాధులు, మరియు ఇంటర్నల్ మెడిసిన్ వంటి ప్రత్యేకతలలో డాక్టర్ కన్సల్టేషన్లతో పాటు అత్యాధునిక వైద్య సేవలను అందిస్తుంది. అత్యాధునిక వైద్య సదుపాయాలు అతి తక్కువ ఖర్చుతో అందించడంలో హైదరాబాద్ నగరానికి ప్రాధాన్యత ఉంది. ఈ నగరం, పశ్చిమ దేశాల కంటే 60-80 శాతం తక్కువ ఖర్చుతో కార్డియాక్ సర్జరీలు వంటి వైద్య సేవలను అందిస్తుంది. దీంతో గణనీయ సంఖ్యలో అంతర్జాతీయ రోగులను ఆకర్షిస్తోంది. హైదరాబాద్ నగరాన్ని వైద్య పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో కేర్ హాస్పిటల్స్ కీలక పాత్ర పోషిస్తోంది. అత్యున్నత నాణ్యత, ఆధునిక వైద్య సాంకేతికత, మరియు రోగులకు అనుకూలమైన సేవలతో, కేర్ హాస్పిటల్స్ అంతర్జాతీయ రోగుల విశ్వాసాన్ని నెరపింది. “మేము అధునాతన వైద్య చికిత్సలతో పాటు ప్రతి రోగి ప్రత్యేక అవసరాలను తీర్చే వ్యక్తిగత సేవలను అందించడంలో ముందున్నాం అని అన్నారు. ఈ ప్రత్యేక క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా, రక్త పరీక్షలు, షుగర్ పరీక్షలతో పాటు సాధారణ వైద్య సలహాలు ఉచితంగా అందిస్తున్నారు. ఈ కార్యక్రమం స్థానిక మరియు విదేశీ రోగులపై కేర్ హాస్పిటల్స్ యొక్క సేవా దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది.

# రోడ్డు డివైడర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీ లో సుమారు కోటి యాభై లక్షల రూపాయలతో చేపట్టిన సెంటర్ డివైడర్ సిమెంట్ రోడ్డు పనులను ఏఈ శ్రావణి స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ కాలనీలో సెంటర్ డివైడర్ లేక పాదచార్లు మోటార్ సైకిల్ వాళ్ళు రోడ్డు క్రాస్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ ఇబ్బంది అవుతుంది. సెంటర్ డివైడర్ పనులు అలాగే సిమెంట్ రోడ్డు పనులను నాణ్యతతో చేసి ప్రజలు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరావు, రామకృష్ణ స్ట్రీట్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్లీజ్...సార్...జీఐఎస్ సర్వేను నిలిపి వేయరూ..!

## కార్పొరేటర్ శ్రవణ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో కొద్ది రోజుల క్రితం చేపట్టిన ‘జీఐఎస్ సర్వే’ను తాత్కాలికంగా నిలిపి వేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ కుమార్ కోరారు. మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ రాజుకు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఇప్పటికే ఈ సర్వేకి సంబంధించిన అన్ని వివరాలు జీహెచ్ఎంసీ వద్ద ఉన్నాయని, మరలా సర్వే చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. సలు ఈ సర్వేఎందుకు చేస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. దీనిపై ముందుగా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి, సర్వే చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పటి వరకు జీఐఎస్ సర్వేను నిలిపి వేయాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు.

# టౌన్ ప్లానింగ్ విభాగంలో నగర వ్యాప్తంగా బదిలీలు చేపట్టాలి

ఖైరతాబాద్, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో సెక్షన్ అధికారులు, ఏసిపీలు, పై స్థాయి అధికారులు బదిలీలు జరుగుతున్నా క్రింది స్థాయి ఉద్యోగులను బదిలీలు చేయకపోవడంతో జీహెచ్ఎంసి ఖజానాకు గండి పడుతుంది. గత ఏడు సంవత్సరాల నుండి కొంత మంది చైన్ మెన్ లు ఆయా జోన్ లలోనే పనిచేస్తున్నారు. అలాంటి వారు పాతుకుపోయి పై అధికారులను లెక్క చేయకుండా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ జోన్ లో ఏడు సంవత్సరాల నుండి టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న అతనిని మాత్రం ఇతర జోన్ లకు పంపకుండా ఆ జోన్ లోనే తిప్పుతుండటం గమనార్హం. ఈ జోన్ లో ఆ చైన్ మెన్ ముందు నలుగురు సెక్షన్ అధికారులు, నలుగురు ఏసిపిలు, ఐదుగురు డి.సి లు, ముగ్గురు జోనల్ కమిషనర్లు మారినా మాత్రం సదరు చైన్ మెన్ ఆ జోన్ లోనే పనిచేస్తూ పై అధికారులను ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది. ఈ చైన్ మెన్ ల దందా బిల్డర్లకు కల్ప వృక్షంగా తయారైంది. అతేకాకుండా జీహెచ్ఎంసి కి భారీగా ఆదాయం వచ్చే టౌన్ ప్లానింగ్ విభాగాన్ని కమిషనర్లు పట్టించుకోకపోవడం కింది స్థాయి ఉద్యోగులకు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది.

నూతనంగా వచ్చిన జీహెచ్ఎంసి కమిషనర్ ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధికారులు జవాబుదారితనంగా ఉంటూ వారికి న్యాయపరమైన పనులు చేసిపెట్టాలని, జోనల్ వారిగా అన్ని విభాగాల వారు నెలకు ఒక సారి మావేశాలు ఏర్పాటు చేసి ఫిర్యాదుదారులకు సత్ఫలితాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. జోనల్ ఏరియాలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో మున్సి (చైన్ మెన్) లను ఒకే జోన్ పరిధిలో కాకుండా అన్ని జోన్ లలో ఒక జోన్ నుండి మరొక జోన్ కు బదిలీ చేసినట్లైతే సక్రమంగా పనిచేసి జీహెచ్ఎంసి ఖజానాకు భారీ ఆదాయం సమకూరుతుందని కొంత మంది చైన్ మెన్ ల ఆశాభావం. ఇప్పటికైనా జీహెచ్ఎంసి కమిషనర్ టౌన్ ప్లానింగ్ విభాగం పై దృష్టి సారించి లాంగ్ స్టాండింగ్ ఉన్న వారిని ఇతర జోన్ లకు బదిలీలు చేయాలని చైన్ మెన్ లు కోరుతున్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి : ఎన్.బాలమల్లేష్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 28న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరగబోయే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఎన్.బాల మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం వినాయక్ నగర్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన ఆయన మాట్లాడు తూ.. 77 ఏళ్ల స్వాతంత్ర భారత దేశ పాలన లో బీసీలు అన్ని రంగాలల్లో వెనకబడి పోయా రని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం బీసీ లను వెనక బడిన కులాలుగా కాకుండా, వెనక బడిన తరగతులుగా నిర్దేశించడంతో సామాజి క న్యాయం సాధించడంలో విఫలమైందని విమర్శించారు. తరతరాలుగా బీసీలు విద్య, ఆర్థిక, రాజకీయ,సామాజికంగా వెనకబడి పోయారని వాపోయారు.కులవృత్తులు కను మరుగై నూతన ఆర్థికవ్యవస్థలో అవకాశాలు అందుకోలేక,బీసీలు నేడు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ,కొందరు బతక లేని దుస్థితి లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయ న ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల28న ప్రెస్ క్లబ్ లో ఉదయం 10 గంటలకు జరుగ నున్న ఈ సదస్సులో భాగంగా "జనగణనలో.. బీసీ కులగణన" అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సెమినార్ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, టీ.చిరంజీవులు, రిటైర్డ్ఐ.ఏ.ఎస్, ఆర్.కృష్ణయ్య మాజీ రాజ్య సభ సభ్యులు,ప్రో.ప్రభంజన్ యాదవ్, ఎన్. బాలమల్లేష్, జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరు లు పాల్గొంటారని తెలిపారు. ఈ సెమినార్ కు బీసీలు అధిక సంఖ్యలో హజరై విజయ వంతం చేయాలని బాలమల్లేష్ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటి వెంకటేశ్వర్లు,మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్య క్షులు సిహెచ్.దశరథ్,జిల్లా కార్యదర్శిరొయ్యల కృష్ణమూర్తి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ప్రమీల, రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, జిల్లా ప్రచార కార్యదర్శి కాసోజు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించని ఆల్వాల్ ఉప -కమిషనర్

### జోనల్ కమిషనర్‌ను కలువమని ఉచిత సలహా...




ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఎన్. బీఐ. సి. డబ్ల్యూ. ఎ. నార్త్ బొల్లారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశం లో కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ కాలనీలలో ఉన్న పలు సమస్యలపై ప్రజావాణిలో విన్నవించడం జరిగింది. ఏమాత్రం స్పందన లేదని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి నీ కలసి ఇటీవల ప్రజావాణిలో సమస్యలపై విన్నవించుట జరిగిందని, తమ పరిధిలో లేని సమస్యలపై జోనల్ కమిషనర్ కు విన్నవించుకోవాలని ఉచిత సలహా వాపోయారు. .స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని సమస్యలపై స్పందించకపోవడం శోచనీయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. నార్త్ బొల్లారం కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా పై అధికారులకు తెలియజేసి మా కాలనీలలో సమస్యలను తీర్చుకుంటామని, లేనియెడల సమస్యల పరిష్కారం పొందుటకు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నామని విలేకరుల సమావేశం లో వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కరుణ శ్రీ, మాచర్ల శ్రీనివాస్, రమ్య, ఉదయ్ ప్రకాష్ పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన క్రాంతి కుమార్‌ను అభినందించిన ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థులు ఉత్తమ విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ఆ దిశగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ప్రతి ఒక్కరు ఉజ్వల భవిష్యత్తు కోసం తమ లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే వివేకానంద్ సూచించారు. శుక్రవారం బాడీ బిల్డింగ్, అథ్లెటిక్ క్రీడాకారుడు మిస్టర్ రంగా రెడ్డి జిల్లా బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన కుత్బుల్లాపూర్ గ్రామ నివాసి క్రాంతి కుమార్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ క్రీడ శారీరక దారుడ్యానికే కాకుండా, మానసిక పట్టుదలకూ ఎంతో మేలుచేస్తుంది. ఇది మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, స్వీయ శక్తిని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడంతో పాటు మనస్సు ప్రశాంతంగా ఉండేలా చేస్తుందనీ వారు తెలిపారు. అదే విధంగా రానున్నరోజుల్లో క్రాంతి కుమార్ రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో మరిన్ని విజయాలు సాధించి కన్న తల్లి దండ్రులకు, పుట్టిన ఊరు కుత్బుల్లాపూర్ గ్రామానికి, నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గంలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడూ ముందు ఉంటానని తెలిపారు. గత ప్రభుత్వం హాయంలో నియోజకవర్గం పరిధిలోని పలు పార్కులలో ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేసిన సంగతి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘం నాయకుడు ఆటో బలరాం, తోటి క్రీడాకారులు ఈడుగుల ఈశ్వర్, సంపత్, నరేందర్, బంతి, సాయి కిరణ్, వెంకులు, శివ, సాగర్, చందు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాబ్ ఇండియాలో దీపావళి ధమాకా

fabindia
CELEBRATE INDIA

హైదరాబాద్ మేజర్ న్యూస్ : దీపావళి సందర్భంగా ఫ్యాబ్ ఇండియా మగువలకు కావలసిన ఉత్పత్తులను షో రూమ్ లో అలాగే ఆన్లైన్ ద్వారా తమ వెబ్సైట్లో పొందుపరిచారు ఈ షో రూమ్, వెబ్సైట్లో ఆడవారికి కావాల్సిన ఆభరణాలు ఉంగరాలు, కమ్మలు, గాజులు ఇతర అలంకరణ సామగ్రి తో పాటు అందరికి కావలసిన దుస్తులు అలాగే దీపావళికి కావలసిన ప్రమిదలు, అలంకరణ సామాగ్రి, పూజకు కావలసిన వివిధ వస్తువులు అందుబాటు ధరలలో ఉన్నాయని తెలిపారు

# రియల్ ఎస్టేట్ ప్రాపర్టీల ఆవిష్కరించిన నారెడ్‌కో

## 14వ ప్రాపర్టీ షో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభం





హైదరాబాద్, మేజర్ న్యూస్: 75 మందికి పైగా బిల్డర్లు, డెవలపర్లు, ఆర్థిక సంస్థలతో నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో శుక్రవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభమైంది. ప్రతి వర్గం కస్టమర్‌ల బడ్జెట్ స్థానానికి సరిపోయే విభిన్నమైన ప్రాపర్టీలను కలిగిన నారెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్),నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో మూడు రోజుల పాటు కొనసాగనుంది. అక్టోబర్ 25,26, 27 తేదీలలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ ప్రదర్శనను సందర్శకులు సందర్శించవచ్చు. ఐటీ, ఐటీఈఎస్ ,ఫార్మా,ఏవియేషన్, ఆటోమొబైల్స్ వంటి కీలక రంగాలకు ఊతమిచ్చే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సంస్కరణలు, విధానాలు హైదరాబాద్‌ను అంతర్జాతీయ బహుళజాతి కంపెనీ లకు ప్రధాన కేంద్రంగా మారుస్తున్నాయి.సాంకేతిక ఉపాధి అవకాశాలలో ఈ వేగవంతమైన వృద్ధి మునుపటి త్రైమాసికాల ను అధిగమించి, బలమైన హౌసింగ్ డిమాండ్‌కు ఊతం ఇస్తోంది. అంతేకాకుండా, రియల్ ఎస్టేట్ బూమ్ ఇకపై హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం కాదు.ఇది రాష్ట్రవ్యాప్తంగా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తోంది. ఇక్కడ చోటు చేసుకుంటున్న వేగవంతమైన పట్టణీకరణ ఈ జిల్లాల్లోని కొనుగోలు దారుల నుండి ఫ్లాట్లు, ప్లాట్లపై ఆసక్తిని పెంచుతోంది. నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో కొన్ని ఉత్తమ రియల్ ఎస్టేట్ డెవలపర్ సంస్థలను ఒకే పైకప్పు క్రిందకు తీసుకువచ్చింది. కొనుగోలుదారులకు వారి ప్రాధాన్యతలు,బడ్జెట్‌కు అనుగుణంగా అనేక ప్రాపర్టీలను ఎంచుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. డెవలపర్లు వివిధ తరగతుల కస్టమర్లకు సరిపోయే అనేక రకాలైన అపార్ట్ మెంట్‌లు, విల్లాలు, ప్లాట్లు, ఫామ్ ల్యాండ్స్ అందిస్తున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్ లిమిటెడ్, ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సుప్రసిద్ధ ఆర్థిక సంస్థలు కొనుగోలుదారులకు అందుబాటులో ఉండే విధంగా తమ హోమ్ లోన్ ఉత్పత్తులను అంది స్తున్నాయి. ఈ సందర్భంగా నారెడ్కో తెలంగాణ ప్రెసిడెంట్ విజయ సాయి మేకా మాట్లాడుతూ, "హైదరాబాద్ అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తోంది. దాని ఫలితాలను రియల్ ఎస్టేట్ రంగం పొందుతోంది. కొనసాగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి,మెరుగైన అనుసంధానతతో, నగరంలోని సబ్‌మార్కెట్లు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అన్నారు. నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో నగరం అంతటా ఉన్న డెవలపర్లతో ఒకే పైకప్పు క్రింద కలుసుకునే అవకాశాన్ని అందిస్తోందని తెలిపారు. తెలంగాణ సెక్రటరీ జనరల్ కె. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ,మా సంస్థ గణనీయమైన అభివృద్ధి ని సాధిస్తోందని తెలియజేయడానికి మేం సంతోషిస్తున్నాం. రియల్ ఎస్టేట్‌కు మించి మేం ప్రభుత్వ ముందు చూపు కార్యక్రమాలకు చురుకుగా మద్దతు ఇస్తున్నాం. ముఖ్యంగా, మా ఈవెంట్‌లో ప్రదర్శించబడిన అన్ని ప్రాపర్టీలు రెరా-సర్టిఫైడ్, ప్రతి పెట్టుబడి నిర్ణయంలో పారదర్శకత మరియు విశ్వసనీయతను నిర్ధారిస్తాయన్నారు. నారెడ్కో తెలంగాణ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కాళీ ప్రసాద్ దామెర, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డా. లయన్ వై.కిరణ్, కోశాధికారి ఆర్.వెంకటేశ్వర రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్థికపరంగా అండగా నిలుస్తున్న సీఎం సహాయ నిధి: శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఆర్థికపరంగా అండగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన 34 సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ లబ్ధిదారులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 లబ్దిదారులకు రూ.13,14,000 చెక్కులను అందజేసినట్లు తెలియజేశారు. ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిదధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్లు సాయి యాదవ్, భారత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహార పదార్థాన్ని తయారు చేస్తున్న నిందితుడిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సౌత్ వెస్ట్ జోన్ టీమ్,లంగర్‌హౌజ్ పోలీసులుకల్తి వేర్‌హౌజ్‌లో అక్రమంగా తయారు చేస్తున్న కల్తీ ఆహార పధార్థం గోడౌన్‌పై దాడులు నిర్వహించి,ఓ నిందితుడిని పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు రూ.4.5లక్షల విలువైన అల్లం,వెల్లుల్లి పెయిస్ట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాల ఇలా ఉన్నాయి.....ఆసిఫ్‌నగర్ జేబాబాగ్ ప్రాంతానికి చెందిన నిందితుడు ఇమ్రాన్ సలీం (42),అల్లం వెల్లుల్లి పెయిస్ట్‌ను తయారుచేస్తుంటాడు. ఇతను లంగర్‌హౌజ్‌లోని డిఫెన్స్ కాలనీలోగల ఓ వేర్‌హౌజ్ గోదాంలో "హీనా " బ్రాండ్ పేరుతో అల్లం,వెల్లుల్లి పెయిస్ట్‌ను సిట్రిక్ యాసిడ్‌కల్పి నాణ్యత సరిగ్గాలేని అల్లం,వెల్లుల్లిని కొనుగోలుచేసి,వాటిని పెయిస్ట్‌గా మార్చి, కిరాణ దుకాణాలకు, హోటళ్ళకు సరఫరా చేస్తుంటాడ ని ఆయన చెప్పారు. ఇతను తయారుచేసే నాణ్యతలేని అల్లం,వెల్లుల్లి పెయిస్ట్‌వల్ల వాటిని వినియోగించేవారు రోగాల పాలు అవుతుంటారని,విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు ఆ వేర్ హౌజ్‌మీద దాడిచేసి, సుమారు రూ.నాలుగున్నర లక్షల విలువైన అల్లం,వెల్లుల్లి పెయిస్ట్‌ను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం నిందితుడిని లంగర్‌హౌజ్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి,ఎస్.ఐ.లుఉ బి. ఆజీత్ సింగ్‌తోపాటు సౌత్ వెస్ట్ జోన్ టీమ్,లంగర్‌హౌజ్ పోలీసులు పాల్గొన్నారు.

# డాక్టర్ నరసింహచార్యులును మర్యాద పూర్వకంగా కలిసిన సంరెడ్డి భుజంగరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ శాసనసభ సెక్రటరీ వి. నరసింహాచార్యులును గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సెక్రటరీని శాలువాతో సత్కరించారు.

# సాహితీజిగీష ..సహస్రపూర్ణ వెన్నెల..డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మికి సత్కారం..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సాహితీ జిగీష సాహతీ సాంస్కృతిక సంస్థ ద్వితీయ వార్షికోత్సవం త్యాగరాయగానసభలో ఘనంగా జరిగింది సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి సహస్ర పూర్ణచంద్ర దర్శనోత్సవం ఘనంగా నిర్వహించారు. పులిగడ్డను ఆత్మీయం గా సత్కరించారు. శ్రీమహాభాగవతం భక్తితత్పరత పై ప్రసంగాలు సాగాయి. రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కేవీ రమణాచారి, దూరదర్శన్ పూర్వ కార్య నిర్వహణాధికారి డాక్టర్ ఓలేటి పార్వతీశం అతిథులుగా పాల్గొన్నారు. ఎం.దత్తాత్రేయశర్మ చే ప్రహ్లాద చరిత్రపై ప్రసంగించారు. ఆచార్య టి.పతంజలి శ్రీకృష్ణ కుచేల పై ప్రసంగించారు. ఆచార్య పీవీ ఉమాశశి గజేంద్రమోక్షంపై ప్రసంగించారు. శ్రీమహాభాగవతం భక్తితత్పరత పుస్తకావిష్కరణజరిగింది. డా.లలిత వాణి,బండారుపల్లి రామచంద్రరావు ,రఘుశ్రీ ఉమ్మడిసింగు రాఘవరావు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# కవి ,ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ మండలస్వామి మృతి పట్ల సాహితీలోకం దిగ్భ్రాంతి!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః కవి.నల్గొండ జిల్లా ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మండలస్వామి(50) కాన్సర్ బారినపడి మరణించడం సాహితీలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. నిమ్స్‌లో చికిత్సపొందుతూ ఈనెల 18న రాత్రి ఆయన తుదిశ్వాస విడిచారు. సృజన సాహితీ సంస్థను ఆయన స్థాపించి సాహితీసేవ చేసారు. 'స్నేహపరిమళం' పుస్తకాన్ని కూడా ఆయన వెలువరించారు.కవి,మిమిక్రీ ఆర్టిస్టు,కథా,వ్యాస, గేయరచయిత, గాయకుడుగా మండలస్వామి బహుముఖ ప్రజ్ఞ చూపారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగిండ మండలం వెల్వర్తి జడ్పీ ఉన్నత పాఠశాల అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడుగా బాధ్యతలు నిర్వహించారు. 'ప్రాచీన తెలంగాణ గ్రామ నామాల చారిత్రిక సాంస్కృతిక సామాజిక దృక్పథం'-పై పరిశోధన చేసి పీహెచ్‌డీ సాధించారు మండలస్వామి.గ్రామాల్లోని శిలాశాసనాలను పరిశోధించి ఈ పరిశోధన చేసారు . గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలస్వామి క్యాన్సర్ బారిన పడ్డాడని ఇటీవల వైద్యులు ప్రకటించిన కొద్దిరోజులకే ఈయన తుది శ్వాస విడిచారు. వనస్థలిపురంకు చెందిన ఈ కవి నగరంలో ప్రతిభావంతమైన కవిగా



రాణించారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామం మండలస్వామి స్వస్థలం .కవులు ఏనుగు నర్సింహారెడ్డి, తంగెళ్ళపల్లి, దాసోజు క్రిష్ణమాచారి, లలిత,పుష్పగిరి , సుతారం వెంకటనారాయణ, అనుముల ప్రభాకరా చారి,క్రిష్ణ కౌండిన్య,బండారు శంకర్, రామకృష్ణ సృజన సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు పెరు మాళ్ళ ఆనంద్, సాగర్ల సత్తయ్య తదితర కవులు మండల స్వామి మృతికి సంతాపం తెలిపారు. ఓ ప్రకటనలో ఘననివాళులు అర్పించారు.

# పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకోండి

## తహసీల్దార్‌కు భవాని శంకర్ విజ్ఞప్తి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. బస్తీలలో జరుగుతున్న ఇంటి నిర్మాణాల విషయంలో పూర్తి విచారణ చేసిన అనంతరం తగు చర్యలు తీసుకోవాలని రహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రేస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్ రెవెన్యూ శాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలోని ప్రతిభానగర్‌కు చెందిన నీలమ్మ 60 గజాల స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతుంది అన్న సమాచారం మేరకు ఆర్ఐ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ నెల 22వ తేదిన నీలమ్మ ఇంటిని కొంత మేర కూల్చి వేశారు. ఈ విషయం భవాని శంకర్ దృష్టికి రావడంతో శుక్రవారం కూల్చివేతకు గురైన ఇంటిని సందర్శించి నీలమ్మ వద్ద ఉన్న పత్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 60 గజాల పట్టా ఉన్న స్థలంలో చేపట్టిన నిర్మాణాన్ని కూల్చివేయడం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యం సహకరించని భర్త, పెళ్ళి కావాల్సిన కూతురితో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న మహిళను ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నిస్తు తమ స్వాలాభం కోసం బస్తీ నాయకులు చేసిన ఫిర్యాదులపై కాకుండా పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు. త్వరలో తహసిల్దార్ నహిముద్దీన్‌తో చర్చించి ఇంటి నిర్మాణానికి అడ్డంకులు లేకుండా ఉండే విధంగా కృషి చేస్తానని భవాని శంకర్ నీలమ్మకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గ్యార నాగరాజు, నేతలు మేఘన పద్మ, సువర్ణమ్మ, సాబన్న, బెన్హర్, శివ, కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.




మూసి నాది లో కట్టడాలా కూల్చివేతల కు ని రసనగా బి. జే. పి. మహాధర్నా.మూసీ, హైడ్రాపై ఇందిరాపార్కు వద్ద శుక్రవారం జరిగిన మహా దర్నాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఇతర ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర, జిల్లా, డివిజన్ ??నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అల్వాల్ సర్కిల్ నుండి చింతల మాణిక్యరెడ్డి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి, ఎస్ మల్లారెడ్డి ఊర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ బీజేవైఎం అధ్యక్షుడు భాను ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, కార్తీక్, రవికిరణ్, మైపాల్ రెడ్డి, గోపి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై జె .బి.ఎస్. ఆర్.టి.సి. డ్రైవర్లకు అవగాహన - నార్త్ జోన్ ఎసిపి జి. శంకర్‌రాజు

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని నార్త్ జోన్ ట్రాఫిక్ జి శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ శ్రీ. సి.వి. ఆనంద్ మరియు ట్రాఫిక్ అడిషనల్ సి.పి శ్రీ. విశ్వ ప్రసాద్ రాహుల్ హెగ్డే డిసిపి ఆదేశాల మేరకు జె .బి.ఎస్ లోని ఆర్.టి.సి. డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.టి.సి. బస్సులో ప్రయాణం అంటేనే సురక్షిత ప్రయాణం అని అన్నారు. ఒక బస్సు లో సుమారు 40 నుండి 50 మంది ప్రయాణికుల ప్రాణాలు ఒక డ్రైవర్ చేతిలోనే ఉంటాయి, కాబట్టి డ్రైవర్ ఎల్లప్పుడూ జాగ్రత్తగా బస్సును నడువుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి అన్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఎప్పుడు కూడా పనికిరాదు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ప్రతి ఒక్కరు వారి కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. అందరు తప్పని సరిగా జీవిత భీమా చేసుకోవాలి. ముఖ్యంగా ఆందోళనకు గురికావద్దు, ఆకస్మాత్తుగా సంభవించే మరణాల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవన శైలిలో మార్పులు, సరైన ఆహారం తీసుకోకపోవటం,



శారీరక వ్యాయ్యామంపై ఆశ్రద్ధ వహించటం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఆహారం, వ్యాయామంపై దృాఎష్టి పెట్టాలని తెలియజేసినారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదు అన్నారు. సిగ్నల్ జంప్, రాష్ డ్రైవింగ్ లు చేయరాదు అన్నారు. ఇట్టి కార్యక్రమములో సుమారు 70 మంది డ్రైవర్స్, డిప్యూటీ ఆర్.ఎం.ఓ., భీంరెడ్డి, భాస్కర్ రెడ్డి, పి.ఓ., శ్రీనివాస్ కుషాయిగూడ డి.ఎం. మహేష్ మరియు ఇతర సిబ్బంది, వెంకట ప్రసాద్ హెచ్. జి. అధికారి పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి,ఎఎస్ రావునగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు,మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణయాదవ్,కాప్రా డివిజన్ నాయకులు పవన్ కుమార్,నాగరాజు,శ్రీకాంత్ గౌడ్,మల్లారెడ్డి,సత్యనారాయణ,శ్రీహరి ,హరి,రాకేష్ యాదవ్,బాబురావు ,సంతోష్,సోమ్ నాథ్ తదితరులు పాల్గోన్నారు.

# నార్త్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నార్త్ జోన్ పోలీసు తరపున డి.సి.పి. రాశ్మీ పెరుమల్ ఆధ్వర్యంలో శుక్రవారం తన కార్యాలయంలో ప్రత్యేంకగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ,సికిద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు,మెడికల్ అండ్ హెల్త్,ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్,లేబర్ శాఖలకు సంబంధించిన అధికారులతో,ఇతర స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతోకల్సి ప్రత్యేకంగా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై ప్రత్యేకంగా చర్చించి, సమస్యల పరిష్కారంలో వివిధ శాఖల అధికారులు,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులుకల్సి సమిష్టిగా వాటి పరిష్కారానికి తమవంతు సహకారం అందించాలని డి.సి.పి. రాశ్మీ పెరుమల్ తెలిపారు.



రహ్మత్‌నగర్.. వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన భువనేశ్వరి అను యువతి ఉద్యోగం సాధించింది. ఈ మేరకు శుక్రవారం కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఇంటికి వెల్లి భువనేశ్వరిని ఘనంగా సత్కరించి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు శాంతకుమార్, యువతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



చందానగర్,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృూఎతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ ఐ సరితా పటేల్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా భువనగిరి కి చెందిన లౌద్య లాల్ సింగ్ నాయక్ (42) పాపిరెడ్డి కాలనీలో నివాసం ఉంటూ చందానగర్ భారత్ పెట్రోల్ పంపు వెనుక ఇసుక సరఫరా చేసే బిజినెస్ చేస్తున్నాడు.కాగా శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఇసుక తీసుకువచ్చేందుకు వెళ్లి మధ్యాహ్నం 12.30 గంటలకు పాపిరెడ్డి కాలనీలో ఉన్న ఇంటికి భోజనం కోసం వచ్చాడు.అనంతరం భోజనం ముగించుకుని తిరిగి 12.50 గంటలకు స్కూటీ మీద ఆయన వ్యాపారం చేసే చోటుకు వెళ్తూ అనూ ఫర్నీచర్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా మియాపూర్ నుండి బీహెచ్ఈఎల్ కి వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంతో వచ్చి స్కూటీని ఢీకొట్టాడు. దీంతో కింద పడ్డ లాల్ సింగ్ పైకి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని ఘటనా స్థలిని పరిశీలించారు. మృూఎతుడిని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృూఎతుని భార్య భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్ సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. రహ్మత్‌నగర్ డివిజన్ సంజయ్‌నగర్‌లో గల అంగన్‌వాడి కేంద్రంలో యూనైటెడ్ వే స్వచ్ఛంద సంస్థ, బెంగళూరు వారి ఆద్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను కార్పొరేటర్ సీఎన్.రెడ్డి శక్రవారం పరిశీలించి కేంద్రాన్ని పున ప్రారంభోత్సవం చేశారు. అందుతున్న సౌకర్యాలు, అవసరమైన ఏర్పాట్లపై టీచర్లతో చెర్చించిన అనంతరం సీఎన్.రెడ్డి మాట్లాడుతూ బస్తీలలో నివసిస్తున్న చిన్నారులకు అంగన్ వాడి టీచర్లు మొదటి గురువుగా నిలుస్తున్నారు. మీ సహాకారంతో పల్లలకు మంచి భవిష్యత్తు కలిగే అవకాశం ఉంటుంది, ఆదిశగా కృషి చేయాలని టీచర్లకు సూచిస్తు అంగన్ వాడి కేంద్రం అభివృద్ధికి ముందుకు వచ్చిన యూపైటెడ్ వే స్వచ్ఛంద సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీఓ ప్రతినిధులు సయ్యద్ ఖదీర్, షేక్ అక్రం, అంగన్ వాడి కేంద్రం సూపర్‌వైజర్ భారతి, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాల జనాభా నిష్పత్తిని తేల్చిన తర్వాతనే వర్గీకరణ

▶▶ మాలల సత్తను చాట వలసిన అవసరం ఉంది ▶▶ నవంబర్ 10న మాల కుటుంబాలు ఏకం...




బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 25): మీర్పేట్లో నవంబర్ 10న జరిగే మాలల మహాసభ నిర్వహించడానికి మాల కుటుంబాలు ఏకం కావాలని మాల సంఘం నాయకులు ఎంగాల యాదగిరి పిలుపునిచ్చారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గాయత్రీ నగర్ లోనీ ఉన్న సమతా భవనంలో మాల సంఘాల ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ....ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకించారు.ఈ ప్రాతిపాదికన లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్లుగానే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇవ్వడం జరిగిందని, మాల సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. బాలాపూర్ మండలంలో ఉన్న మాల కుటుంబాలను ఏకం చేసి నవంబర్ 10న మీర్పేట్ లో సభ నిర్వహించడానికి తీర్మానం చేసుకున్నారు. మాలలు జనాభాలో చాలా తక్కువగా ఉన్నారని తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. మాల జనాభా నిష్పత్తిని తేల్చిన తర్వాతనే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో జరిగే మాలల ఆత్మగౌరవ సభకు భారీగా జన సమీకరణ చేయడానికి కసరత్తు చేయాలని పలువురు నాయకులు నిర్ణయించారు. మాలలు మనువాదులని గ్లోబల్ ప్రచారం చేస్తూ నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. మాలలు ఎప్పుడు మార్పు కోసమే పని చేశారని గుర్తు చేశారు. ఇకనుంచి మాలల సత్తాను చాట వలసిన అవసరం ఉందన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్మాణ చేయవలసిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సైంటిస్టు రాజేశ్వరరావు, కార్పొరేటర్ గజ్జల రామచందర్, యువజన నాయకుడు చౌవ్వ శ్రావణ్ కుమార్, మాల సంఘం నాయకుడు ఎంగల యాదగిరి, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ సత్య నారాయణ, కోటేశ్వరరావు, శ్రీనివాస్, మేకల పాండు, సురేష్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలి

– ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరింహ్మ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 25): కాంగ్రెస్ ప్రభుత్వంపై మరో పోరాటానికి మాదిగలంతా సిద్ధం కావాలని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నర్సింహ్మ మాదిగ పిలుపు ఇచ్చారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు నర్సింహ్మ మాట్లాడుతూ ఈ నెల 29న తుక్కుగూడలో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సుప్రింకోర్టు నిర్ణయాన్ని అమలు చేయకుండా మాదిగ జాతిని వంచిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తుక్కుగూడ శ్రీకళాశ్రీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే మాదిగల దర్మయుద్ధ మహాసభ కార్యక్రమానికి ఎమ్మార్పిస్ రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామాల నుండి అధిక సంఖ్యలో మాదిగ సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పిఎస్ నాయకులు కల్లెపల్లి బాల్‌రాజ్ మాదిగ, నాగభూషణ్ మాదిగ,ఆంజనేయులు మాదిగ, శ్రీనివాస్ మాదిగ, ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా ప్రతీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించారు. అలాగే సంక్షేమ సంఘాల నాయకులు తమ కాలనీలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అలాగే మిగిలి వున్న, నూతనంగా చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వ్యయ ప్రణాళికలను రూపొందించి తొందరగా పనులు ప్రారంభించాలని అధికారులను అదేశించారు.

# జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 25): అల్మాస్గూడ వినాయక హిల్స్ కమ్యూనిటీ హాల్లో మహిళలకు వృత్తి నైపుణ్యా శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ బోయపల్లి దీపిక రెడ్డి ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వినాయక హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ పార్క్ వద్ద జన శిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో డివిజన్ వాసుల కొరకు మహిళలకు వృత్తి నైపుణ్య(బ్యూటిషన్,టైలరింగ్,క్యాండీల్,మేకింగ్) మొదలగు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జన శిక్షణ సంస్థాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి హాజరై ఆమె ప్రారంభించారు. అనంతరం దీపిక రెడ్డి మాట్లాడుతూ.... ఆసక్తి గల మహిళలు వినాయక హిల్స్ కమ్యూనిటీ హాల్ పార్కు నందు బ్యూటిషన్, టైలరింగ్, క్యాండిల్ మేకింగ్, లాంటి విభాగాలలో శిక్షణ పొందవచ్చునని అన్నారు. జన శిక్షణ సంస్థాన్ వారు మహిళలకు అందిస్తున్న మంచి అవకాశం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థాన్ సభ్యులు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.